# విషయసూచిక


| వ.నెం. | కీర్తన | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | అపరాధిని యేసయ్యా... | ... | 6 |
| 2. | మనస యేసు మరణ బాధ... | ... | 6 |
| 3. | రాజులకు రాజైన యీ... | ... | 7 |
| 4. | ఏ పాపమెరుగని యో పావన... | ... | 8 |
| 5. | చూడరే క్రీస్తుని జూడరే... | ... | 9 |
| 6. | వందనం నీకే వందనం... | ... | 9 |
| 7. | ఎంతో వింత యెంతో చింత... | ... | 10 |
| 8. | చూడరే సిలువను వ్రేలాడు... | ... | 11 |
| 9. | ఆహా మహాత్మ హా శరణ్య... | ... | 11 |
| 10. | సిలువే నా శరణాయెనురా... | ... | 12 |
| 11. | కల్వరి గిరి జేరు మనసా... | ... | 13 |
| 12. | సిలువచెంత చేరిననాడు... | ... | 13 |
| 13. | ఏమి నేరంబులేక... | ... | 14 |
| 14. | మహాత్ముడైన నా ప్రభు... | ... | 16 |
| 15. | ఆ రాత్రి మేడగదిలో ఏసుప్రభువు... | ... | 16 |
| 16. | భాసిల్లెను సిలువలో పాపక్షమ... | ... | 17 |
| 17. | ప్రేమామృత ధారలు చిందిన... | ... | 17 |
| 18. | ఐదు గాయము లొందినావా... | ... | 18 |
| 19. | చూడుము గెత్సెమనే... | ... | 18 |
| 20. | ఎంతో దుఃఖము బొందితివా... | ... | 19 |
| 21. | నా యన్న రాగఁదే... | ... | 20 |


ss designers 9247243656 ss designers

| వ.నెం. | కీర్తన | | పేజి నెం. |
|---|---|---|---|
| 22. | ఎన్నడు గాంచెదమో... | ... | 20 |
| 23. | ఏమాశ్చర్యము ప్రియులారా... | ... | 21 |
| 24. | పాపము దలచు సుమీ... | ... | 22 |
| 25. | ఉన్నట్టు నేను వచ్చెదన్... | ... | 22 |
| 26. | ప్రభుయేసుని వదనములో... | ... | 23 |
| 27. | నే నీవాడఁనై యుండగోరెదన్... | ... | 24 |
| 28. | ఎంత గొప్ప బొబ్బ పుట్టెను... | ... | 24 |
| 29. | యేసు చావొందె సిలువపై... | ... | 25 |
| 30. | ప్రభువా నీవే నాదు శరణం... | ... | 25 |
| 31. | ఇమ్మానుయేలు రక్తము... | ... | 26 |
| 32. | మనకై యేసు మరణించె... | ... | 26 |
| 33. | సిలువను మోసితివా... | ... | 27 |
| 34. | ఎందుకో నన్నింతగా నీవు... | ... | 28 |
| 35. | సిల్వచెంత నేసువా... | ... | 28 |
| 36. | పాపిని యేసుప్రభో... | ... | 29 |
| 37. | ఆహా యెంతటి శ్రమల... | ... | 29 |
| 38. | ఎంత దూరము మోయించెదరు... | ... | 30 |
| 39. | సిల్వలో నాకై కార్చెను... | ... | 30 |
| 40. | ఎంత పాపినైనను... | ... | 31 |
| 41. | ఆశ్చర్యమైన ప్రేమ... | ... | 32 |
| 42. | సిలువ రక్తధారలు... | ... | 32 |
| 43. | ఇదిగో దేవా నా జీవితం... | ... | 32 |
| 44. | జీవనదిని నా హృదయములో... | ... | 33 |
| 45. | ఓ సంఘమా సర్వాంగమా... | ... | 33 |


ss designers 9247243656 ss designers

| వ.నెం. | కీర్తన | | పేజి నెం. |
|---|---|---|---|
| 46. | పరవాసినినే జగమున... | ... | 34 |
| 47. | అదిగదిగో అల్లదిగో... | ... | 35 |
| 48. | కుమ్మరీ ఓ కుమ్మరీ... | ... | 36 |
| 49. | సిలువలో ఆ సిలువలో... | ... | 36 |
| 50. | క్రీస్తు లేచెను హల్లెలూయ... | ... | 37 |
| 51. | గగనము చీల్చుకొని... | ... | 38 |
| 52. | గీతం గీతం జయ జయగీతం... | ... | 38 |
| 53. | జయ జయ యేసు.... | ... | 39 |
| 54. | విజయంబు విజయంబు... | ... | 39 |
| 55. | యేసురాజుగా వచ్చుచున్నాడు... | ... | 40 |
| 56. | విజయగీతముల్ పాడరే... | ... | 41 |
| 57. | ఓ నీతి సూర్యుడా... | ... | 41 |
| 58. | ప్రభువా నీవే నాదు శరణం... | ... | 42 |
| 59. | యేసన్న వస్తాడన్న... | ... | 43 |
| 60. | నా జీవిత కాలమంత... | ... | 44 |
| 61. | వస్తున్నాడు యేసు దేవుడోయమ్మ... | ... | 44 |
| 62. | నాకొరకు ఉన్నారు... | ... | 45 |
| 63. | అప్పగింపబడిన రాత్రి... | ... | 46 |
| 64. | కానుక చేతుము మా జీవితము... | ... | 46 |
| 65. | నాకై చీల్చబడ్డయో... | ... | 47 |
| 66. | పాపిగానే జీవింతువా... | ... | 47 |
| 67. | ప్రియయేసు మనకొరకు... | ... | 48 |
| 68. | ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల... | ... | 48 |


ss designers 9247243656 ss designers

# సాయంకాలారాధన క్రమము

## వచనము

బో : ఓ ప్రభువా, నా పెదవులను తెరువుము

సభ : అప్పుడు నా నోరు నీ స్తోత్రమును బయలుపరచును.

బో : ఓ దేవా, నన్ను విడిపించుటకు త్వరగా రమ్ము

సభ : ఓ ప్రభువా, నా సహాయమునకు త్వరగా రమ్ము

బో : తండ్రికిని కుమారునికి పరిశుద్ధాత్మకును

సభ : ఆదియందు ఇప్పుడు ఎల్లప్పుడు

యుగయుగములందుండునట్లు మహిమ కలుగును గాక

ఆమేన్... ఆమేన్... ఆమేన్...

## సంకీర్తన - ఉత్తర ప్రత్యుత్తరము

## త్రేక్యుని మహిమ

తండ్రికిన్, కుమారునికిన్, పరిశుద్ధాత్మకు ఆదియందు
ఇప్పుడు ఎల్లప్పుడు, యుగయుగములందుండునట్లు మహిమ
కలుగును గాక, ఆమేన్, ఆమేన్

## బైబిల్ పాఠము

## కీర్తన

## ప్రసంగము

## ప్రార్థన

## దీవెన



ss designers 924 724 3656 ss designers

## లెంటులోని ఆదివారము ఆరాధనలో పత్రిక పాఠ్యభాగము చదివిన తరువాత సంఘస్థులు పాడవలసిన వచనము

నిందితుడై క్రీస్తు మరణ మొందునంతగా...
శ్రమ నొందునంతగా...
సిల్వ నొందునంతగా...
ఇంపొందుగా తగ్గించుకొనియె...
నొనర వినయుడై...

## ప్రసంగము అయిన తరువాత పాడవలసిన కీర్తన

దహన బలి నీకు ననిష్టము, మరియు
దైవ బలులు విరిగిన ఆత్మయే =
యెహోవా దేవా! విరిగి నలిగినయట్టి
హృదయం బలక్ష్యంబుఁ జేయవు ॥
నీ కటాక్షముతో సీయోను కు
ఇపుడే - నెనరు తోడను మేలు సేయుము =
ప్రాకటంబుగను యెరూషలేమునకు
ప్రాకారములనుఁ గట్టింపుము ॥
అంతట నీతి యుక్తంబులౌ బలులు -
యాగములు సర్వాంగ హోమము =
లెంతో ఇష్టంబౌ బలిపీఠము మీద
నెన్నో కోడెల జనులర్పింతురు.

## 322 పాట - 1

పల్లవి : **అపరాధిని యేసయ్య - కృపజూపి బ్రోవుమయ్యా**
**నెపమెంచకయె నీ కృపలో - నపరాధములను క్షమించు** ॥అప॥

1. సిలువకు నిను నే గొట్టితిని - తులువలతో జేరితిని
కలుషంబులను మోపితిని - దోషుండ నేను ప్రభువా ॥అప॥

2. ప్రక్కలో బల్లెపుపోటు - గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని - మక్కువ జూపితివయ్యో ॥అప॥

3. ముళ్ళతో కిరీటంబు - నల్లి నీ శిరమున నిడితి
నా వల్ల నేరమాయె - చల్లని దయగల తండ్రి ॥అప॥

4. దాహంబు గొనగా చేదు చిరకను ద్రావనిడితి
ద్రోహుండనై జేసితి నీ - దేహంబు గాయంబులను ॥అప॥

5. ఘోరంబుగా దూరితిని - నేరంబులను జేసితిని
క్రూరుండనై గొట్టితిని - ఘోరంపు పాపిని దేవా ॥అప॥

6. చిందితి రక్తము నాకై - పొందిన దెబ్బలచేత
నిందలు పెట్టితినయ్యో - సందేహమేలనయ్యా ॥అప॥

7. శిక్షకు పాత్రుడనయ్యా - రక్షణ దెచ్చితివయ్యా
అక్షయభాగ్యమునియ్య - మోక్షంబు జూపితివయ్యా ॥అప॥

## 180 పాట - 2

**మనస యేసు మరణ బాధ-లెనసి పాడవే-తన-నెనరు జూడవే యా-ఘనుని గూడవే=నిను-మునుప వచ్చుననుచు నమ్మ-మరక వేడవే**

1. అచ్చిపాపములను బాప-వచ్చినా డట-వా-కిచ్చి తండ్రితో- నా-గెత్సెమందున =తా-జొచ్చి యెదను నొచ్చి బాధ-హెచ్చు గనెనట ॥మనస॥

2. ఆ నిశీధ రాత్రి వేళ-నార్భాటించుచు-న-య్యో నరాంతకుల్ - చే-బూని యీటెలన్=ఒక ఖూని వానివలెను గట్టి-కొంచు బోయిరా ॥మనస॥

3. పట్టి దొంగవలెను గంత–కట్టి కన్నులన్–మరి–గొట్టి చెంపలన్ – వడి–దిట్టి నవ్వుచున్=నిను గొట్టి రెవ్వరదియు మాకు–జెప్పు మనిరట ॥మనస॥

4. ముళ్ళతోడ నొక కిరీట–మల్లి ప్రభు తలన్–బెట్టి–రెల్లు కర్రతో నా–కల్ల జనములు=రా జిల్లు మనుచు గొట్టి నవ్వి–గొల్లుబెట్టిరా ॥మనస॥

5. మొయ్యలేక సిల్వ భరము–మూర్ఛ బోయెనా–అ–య్యయ్యో జొక్కెనా– యే–సయ్య తూలెనా=మా–యయ్యనిన్ దలంప గుండె–లదరి పోయెనా ॥మనస॥

6. కాలు సేతులన్ గుదించి – కల్వరి గిరిపై–నిన్–గేలి జేయుచు–నీ–కాళ్లమీదను= నినుప–చీలలతో గ్రుచ్చి నిన్ను–సిల్వ గొట్టిరా ॥మనస॥

7. దేవ సుతుడ వైతి వేని–తీవరంబుగా–దిగి–నీవు వేగమే–రమ్ము – గావు మనుచును= ఇట్లు–గావరించి పల్కు పగర–కరుణ జూపెనా ॥మనస॥

8. తన్ను జంపు శత్రువులకు–దయను జూపెనా తన–నెనరు జూ పెనా–ప్రభు–కనికరించెనా=ఓ జనక యీ జనుల క్షమించ–మనుచు వేడెనా ॥మనస॥

9. తాళలేని బాధ లెచ్చి–దాహ మాయెనా–న–న్నేలువానికి–నా–పాలి స్వామికి=నే–నేల పాపములను జేసి–హింస పరచితి ॥మనస॥

10. గోడు బుచ్చి సిలువపైన–నేడు మారులు–మా–ట్లాడి– ప్రేమ తో–నా– నాడు శిరమును=వంచి–నేడు ముగిసె సర్వ మనుచు–వీడె బ్రాణము ॥మనస॥

11. మరణమైన ప్రభుని జూచి–ధరణి వణఁకెనా–బల్–గిరుల బగి లెనా–గుడి–తెరయుజీలెనా=దివాకరుడు చీకటాయె మృతులు తిరిగి లేచిరి ॥మనస॥

12. ఇంతజాలి యింత ప్రేమ–యింత శాంతమా–నీ–యంతఃకరుణను–నే–జింత చేయ గా=నీ వింత లెల్ల నిత్య జీవ–విధము లాయెనా ॥మనస॥

## 180 పాట - 3

**పల్లవి : రాజులకు రాజైన యీ – మన విభుని పూజసేయుటకు రండి = యీ జయశాలికన్న –మనకింక – రాజెవ్వరును లేరని ॥రాజు॥**

1. కరుణగల సోదరుండై యీయన – ధరణి కేతెంచెనయ్యా = తిరముగా నమ్ముకొనిన – మన కొసగు బరలోక రాజ్యమ్మును ॥రాజు॥



ss designers 9247243656 ss designers

2. నక్కలకు బొరియలుండె–నాకాశ–పక్షులకు గూళ్ళుండెను =
నొక్కింత స్థలమైనను – మన విభుని కెక్కడ లేకుండెను ॥రాజు॥
3. అపహాసములు సేయుచు – నాయన – యాననముపై నుమియుచు
గృప మాలిన సైనికులందరును–నెపము లెంచుచు గొట్టిరి ॥రాజు॥
4. కరమునం దొక్కరెల్లు–పుడకను దిరముగా నునిచి వారల్
ధరణీపతి శ్రేష్ఠుడా నీకిపుడు దండ మనుచు–మ్రొక్కిరి ॥రాజు॥
5. ఇట్టి శ్రమలను బొందిన–రక్షకుని బట్టుదలతో నమ్మిన–
అట్టహాసము తోడను పరలోక పట్టణంబున జేర్చును ॥రాజు॥
6. శక్తిగల రక్షకుండై – మన కొరకు ముక్తి సిద్ధము జేసెను
భక్తితో బ్రార్థించిన మన కొసగు – రక్తితో నా ముక్తిని ॥రాజు॥
7. త్వరపడి రండి రండి – యీ పరమ గురుని యొద్దకు మీరలు
దరికి చేరిన వారిని యీ ప్రభువు –దరుమడెన్నడు దూరము ॥రాజు॥

## 186 పాట - 4

**పల్లవి : ఏ పాప మెరుగని యో పావన మూర్తి పాప విమోచకుండ =**
**నా పాలి దైవమా – నా పాపముల కొర–కీపాట్లు నొందినావా ॥ఏ॥**

1. ముళ్ళతో కిరీటమల్లి నీ శిరముపై జల్లాటమున మొత్తిరా – ముళ్ళ పోట్లకు
శిరము తల్లడిల్లగ సొమ్మ–సిల్లి పోతివా రక్షకా ॥ఏ॥
2. కలువరి గిరి దనుక – సిలువ మోయలేక కలవరము – నొందినావా
సిలువ నీతో మోయ – తులవలు వేరొకని తోడుగా నిచ్చినారా ॥ఏ॥
3. చెడుగు యూదుల బెట్టు పడరాని పాట్లకు సుడివడి నడచినావా
కడకు కల్వరి గిరి కడకేగి సిల్వను గ్రక్కున దించినావా ॥ఏ॥
4. ఆ కాల కర్ములు – భీకరంబుగ నిన్ను ఆ కొయ్యపై నుంచిరా నీ
కాలుసేతులు ఆ కొయ్యకే సూది – మేకులతో గ్రుచ్చినారా ॥ఏ॥
5. పలు విధంబుల శ్రమలు చెలరేగ దంఢ్రికి ఎలుగెత్తి మొఱలిడితివా–సిలువపై
బలుమారు కలుగుచుండెడి బాధ వలన దాహము నాయెనా ॥ఏ॥

6. బల్లిదుండగు బంటు - బల్లెమున నీ ప్రక్క జిల్లిబడబొడిచినా డా
ఉల్లోలములవలె - నల్ల నీ రుబకంగ జల్లారెగద కోపము ॥ఏ॥

7. కటకటా పాప సంకటము బాపుట కింత పటుబాధ నొంది నావా-ఎటువంటి
దీ ప్రేమ యెటువంటి దీ శాంత మెటుల వర్ణింతు స్వామి ॥ఏ॥

## 188 పాట - 5

**పల్లవి : చూడరే క్రీస్తుని జూడరే - నా సఖులార - చూడరే క్రీస్తుని జూడరే**
**చూడరే నా ముక్తి పదవికి - జేడు యేదశ గూడినాదో ॥చూడ॥**

1. మించిపొంతి పిలాతు సత్యమొ-కించుకైన దలంప కక్కట - వంచనను
గొట్టించి యూదులు- మంచితనమే కోరి యప్ప-గించెనా-వేలు
గ-ణించెనా=ఇతని గాంచి కాంచి భక్తులెట్లు స-హించిరో పరికించి మీరిది
॥చూడ॥

2. మంటికిని నాకాశమునకును-మధ్యమున వ్రేలాడుచుండగ-నంట గొట్టగ
సిలువ మ్రాని-కప్పగించుటకొరకు నిన్ను-గాంచెనా యిది మది-నెంచెనా
= హా నా-కింట నే నిటువంటి యాపద-గంటి బ్రాణము లుండునే యిక
॥చూడ॥

3. ఊటగా రక్తంబు కారుచు-నుండ బల్లెపు బ్రక్కపోటు-మాటి మాటికి జూడ
దుఃఖము -మరలునే తలమీద ముళ్లకి-రీటమా - యితనికి - వాటమా
= యూదులు మోటులై బాహాటమున నీ - పాటులను గాట ముగ జేసిరి
॥చూడ॥

## 189 పాట - 6

**వందనం నీకే వందనం - పరిశుద్ధ శిరమా - వంనదం నీకే వందనం =**
**వందనం బొనరింతు నీ-దౌ నందమగు - ఘన నామమునకె ॥వంద॥**

1. సుందరరుడ నీ శిరసు హేళన - బొందె ముండ్ల కిరీట ముంచగ -
నెందు జూచిన రక్తబిందులు - చిందుచుండెడి గాయములతో గందెనా -
మోము కందెనా = యిక నే నెందు బోవక నిన్ను గొలిచెద - నందముగ
మహిమ ప్రభావా ॥వందనం॥

2. భీకరుడ నీ యెదుట సర్వలోకములు వణికెడు ఘణముఖ - మేకరణి నుమి వేయబడియె వి-కార రూపము నొంది కందెను శ్రీ కరా - శ్రీ శు భా-కరా = నే నీ-ముఖ ప్రకాశము పాడుజేసితి నో కరుణ భాస్కర క్షమించుము ॥వందనం॥

3. మించు నీ ముఖ లక్షణముల లహో - మంచి పెదవుల రంగు జూడగ - గొంచెమైనను గనుపడక కృ-శించి దౌడలు క్రుంగిపోవుట - నెంచగా నాలో-చించగా = ఆ నీ-యంచితపు బలశౌర్యములు హ-రించి పోయెను మరణ బలమున ॥వందనం॥

4. సిలువ యెదుటను నిపుడు నేనిక - నిలిచి నిను బ్రార్థింతు ప్రభువా - ఖలుడనని నను ద్రోయకుము నే-నలసి సొలసిన నిన్ను విడువక - పిలిచెద - నిన్నే - గొలిచెద = నీ తల-బలిమి చావున వాల్చగను నా-యేసు నిను జేతులతో నా పెద ॥వందనం॥

5. నిన్ను నే గొనియాడుటకు నిపు-డున్న భాషలు చాల విక ని-న్నెటుల నే నుతియింతునో హో-సన్న రక్షక ప్రోవున-న్నెడ బాయకు-ఖిన్నుని జేయకు-నా కొర-కిన్ని బాధల నొందితివి నా-యన్న నా జీవంబు నీదే ॥వంద॥

6. మరణ దినమున భయము పడి నీ-కొరకెదురుజూడంగ గృపతో - వరబలుండా నా విరోధుని-కరకు శరముల ద్రుంచ రావె-శూరుడా - దేవ కు-మారుడా = అటు నీ-మరణ రూపము సిలువపై నా-తరుణ మున జూపుము యెహోవా ॥వందనం॥

## 191 పాట - 7

**పల్లవి : ఎంతో వింత యెంతో చింత - యేసునాధు మరణ మంత = పంతముతో జేసిరంత - సొంత ప్రజలు స్వామినంత ॥ఎంతో॥**

1. పట్టి కట్టి నెట్టి కొట్టి తిట్టి రేసు నాధు నకటా = అట్టి శ్రమల నొంది పలుక-డాయె యేసు స్వామినాడు ॥ఎంతో॥

2. మొయ్యలేని మ్రాను నొకటి–మోపి రేసు వీపుపైని – మొయ్యలేక
మ్రానితోడ – మూర్ఛబోయే నేసు తండ్రి ॥ఎంతో॥

3. కొయ్యపై నేసయ్యన్ బెట్టి – కాలు సేతులలో జీలల్ = కఠిను లంత
గూడి కొట్టిరి – ఘోరముగ క్రీస్తేసున్ బట్టి ॥ఎంతో॥

4. దాహముగొన జేదు చిరక ద్రావ నిడిరి ద్రోహు లకటా =
ధాత్రి ప్రజల బాధ కోర్చి–ధన్యుడా దివి కేగే నహహా ॥ఎంతో॥

5. బల్లెముతో బ్రక్కన్ బొడవన్–పారె నీరు రక్త మహహా = ఏరై
పారె యేసు రక్త–మెల్ల ప్రజల కెలమి నొసగు ॥ఎంతో॥

## 193 పాట - 8

**పల్లవి : చూడరే సిలువను వ్రేలాడు యేసయ్యను**
**పాడు లోకంబునకై గోడు జెందె గదా**

1. నా చేతులు చేసినట్టి దోషంబులే గదా
నారాజు చేతులలో ఘోరంపు జీలలు ॥చూడరే

2. దురితంపు తలపులే పరమ గురుని శిరముపై
నెనరులేక మొత్తెనయ్యో ముండ్ల కిరీటమై ॥చూడరే

3. పరుగత్తి పాదములు చేసిన పాపంబులు
పరమ రక్షకుని పాదములలో మేకులు ॥చూడరే॥

4. పాపేచ్ఛ తోడ గూడు నాదు చెడ్డ పడకలే
పరమ గురుని ప్రక్కలోని బల్లెంపు పోటులు ॥చూడరే॥

## 196 పాట - 9

**పల్లవి : ఆహా మహాత్మ హా శరణ్య – హా విమోచకా =**
**ద్రోహ రహిత చంపె నిను నా–దోషమేగదా ॥యాహా॥**

1. "వీరలను క్షమించు తండ్రి – నేర మేమియున్" =
కోరి తిటుల నిన్ను జంప – క్రూరజనులకై ॥యాహా॥

2. "నీవు నాతో బరదైసున-నే డె యుందువు" =
పావనుండ యిట్లు బలికి - పాపి గాచితి ॥వాహా॥
3. "అమ్మా! నీ సుతుడ"టంచు మరి-యమ్మతో బలికి =
క్రమ్మర "నీ జనని" యంచు - గర్త నుడివితి ॥యాహా॥
4. "నా దేవ దేవ యేమి విడ-నాడితి" వనుచు =
శ్రీదేవ సుత పలికితివి శ్రమ-చెప్పశక్యమా ॥యాహా॥
5. "దప్పికొనుచున్నా న" టంచు-జెప్పితివి గద =
యిప్పుగిదిని బాధ నొంద-నేమి నీకు హా! ॥యాహా॥
6. శ్రమ ప్రమాదములను గొప్ప-శబ్ద మెత్తి హా =
"సమాప్తమైన దంచు దెలిపి - సమసితివి గదా ॥యాహా॥
7. "అప్పగింతు దండ్రి నీకు-నాత్మ" నంచును =
గొప్ప యార్భాటంబు చేసి - కూలిపోతివా ॥యాహా॥

## 198 పాట - 10

**సిలువే నా శరణాయెనురా-నీ సిలువే నా శరణాయెను రా=**
**సిలువ యందే ముక్తి బలము - జూచితి రా ॥నీ సిలువే॥**

1. సిలువను వ్రాలి యేసు-పలికిన పలుకులందు =
విలువలేని ప్రేమా మృతము గ్రోలితి రా ॥నీ సిలువే॥
2. సిలువను జూచుకొలది-శిలసమానమైన మనసు=
నలిగి కరిగి నీరగుచున్నది రా ॥నీ సిలువే॥
3. సిలువను దరచి తరచితి-విలువ కందగ రాని నీకృప=
కలుష మెల్లను బాపగ జాలునురా ॥నీ సిలువే॥
4. పలువిధ పథము లరసి-ఫలిత మేమి గానలేక=
సిలువయెదుటను నిలిచినాడను రా ॥నీ సిలువే॥
5. శరణు యేసు శరణు శరణు-శరణు శరణు నా ప్రభువా=
దురిత దూరుడ నీ దరిజేరితిరా ॥నీ సిలువే॥

## 202 పాట - 11

పల్లవి : కల్వరి గిరి జేరు మనసా - సిల్వ సరస ॥కల్వరి॥

1. సిలువపైన జూడు మదేమి శ్రీ కరుడు ప్రభు యేసుస్వామి
తలను ముండ్ల కిరీటంబదేమి తరచి చూడుమి ॥కల్వరి॥

2. పరులకుపకారంబు సల్ప ధరను వెలసిన వరపాదముల
కరకు మేకులు గొట్టె దరేల కరుణాలవాల ॥కల్వరి॥

3. కరము పట్టి దరిని జేర్చి - వరములిడి దీవించిన యాకరుణగల
చేతులలో చీల-గుచ్చెద రేల ॥కల్వరి॥

4. ప్రేమ, కృప, నిర్మలత్వమును - నీమమునుగల మోముపైన
పామరులు మి వేసెదరేల పాటించరేల ॥కల్వరి॥

5. ఘోర యాతనలును నీదు క్రూరమరణము చూడ గుండె
నీరు నీరై పోవదె దేవ క్రూరునికైనా ॥కల్వరి॥

6. పాపమేమిచేసి యెరుగవు పావన పరమ దేవుడవు
ఓ పరాత్పర నీకేమి యింత ఉత్కట బాధ ॥కల్వరి॥

7. స్వామి మాకై పూటపడను నీ ప్రేమయే కారణము నిజము
భూమి యది గుర్తింపగ నిమ్ము పూజ్యుండ దేవ ॥కల్వరి॥

8. పావనాత్మ నీవు జావ - పాపి కబ్బును నిత్య జీవ
మా వచన సత్యంబు దెల్పుము మానవాళికిన్ ॥కల్వరి॥

9. సిలువ దరికాకర్షించుము - ఖలుడను ఘోర పాపిని
కలుషములు విడ శక్తినీయుము సిలువ ధ్యానమున ॥కల్వరి॥

## 712 పాట - 12

**పల్లవి : సిలువచెంత చేరిననాడు - కలుషములను కడిగివేయు**
**పొలువలెను సీల వలెను సిద్ధపడిన - భక్తులజూచి** ॥సిలువ॥

1. కొండలాంటి బండలాంటి మొండి - హృదయంబు మండించు
పండియున్న పాపులనైన - పిలచుచుండె పరముచేర ॥సిలువ॥

2. వంద గొర్రెల మందలోనుండి ఒకటి తప్పి - ఒంటరియాయె
తొంబది తొమ్మిది గొర్రెల విడచి-ఒంటరియైన గొర్రెను వెదకెన్ ॥సిలువ॥
3. తప్పిపోయిన కుమారుండు తండ్రిని - విడచి తరలిపోయె
తప్పుతెలిసి తిరిగి రాగా - తండ్రి యతని చేర్చుకొనెను ॥సిలువ॥
4. పాపిరావా పాపము విడచి - పరిశుద్ధుల విందులో జేర
పాపుల గతిని పరికించితివా - పాతాళంబే వారి యంతము ॥సిలువ॥

## 205 పాట - 13

**ఏమి నేరంబులేక - యా మరణస్తంభము - నేలమోయ నాయెను నా యేసు ఎంత ఘోరము లాయెను - ఈ మానవులు యెరూషలేము బైటకు దీయ - నేమి నేరము దోచెను॥ఏమి॥**

1. మున్ను దీర్ఘదర్శు - లెన్నిన రీతిని కన్నెకడుపున బుట్టిన - నాయేసు - వన్నె మీరంగ బెరిగిన - చెన్నైన నీ మేను - చెమట బుట్టంగ నీ - కిన్ని కడగండ్లాయెను ॥ఏమి॥
2. కన్నతల్లి యిట్టి - కడగండ్లు గాంచిన - కడుపేరీతినోర్చును - నా యేసు - గాంచనేలను గూలును - నిన్నెరిగి నట్టివారు - నీ పాట్లు గని యేడ్చు - చున్నారలీ వేళను ॥ఏమి॥
3. అయ్యయ్యో యూదు - లింత నెయ్యంబు దప్పిరైన - భయంబు విడిచి పూని - నా యేసు - మోయ శక్యంబు గాని - కొయ్యమూపు నెత్తి - రయ్య నీ కెంత భార - మయ్యె వెతజూడ జాలను ॥ఏమి॥
4. పిల్ల లాట్లాడినట్లు - ముల్లులతో కిరీట మల్లి నెత్తిన గొట్టిరి - నా యేసు - పల్లరుపు లధికమాడిరి - ఎల్లవారిలో నిన్ను - ఎగతాళి గావించి - మొగము మీ దెల్లనుమిసిరి ॥ఏమి॥
5. కొరడాలతో నిన్ను - గొట్టి కండ్లకు గంత - గట్టి చేజరిచి వేడ్కను - నా యేసు - అట్టి వారెవ్వరంచును - విరగ భావంబునడిగి - వెక్కిరించుచు నీ - వెంబడి వత్తురేలను ॥ఏమి॥

6. ఏలెడివారు నడువ - మ్రోలవస్త్రంబులను - నేల బరచిన రీతిగా - నా యేసు - మ్రోలబరచిరియట్లుగ - ఏల యీ కోడిగంబు - లేల నీ మీదకంటు - ఏమి నేరంబు లేదుగ ॥ఏమి॥

7. చాల బాధించి క - పాల స్థలమునకు వచ్చి - నేల బాతిరి కొయ్యను - నా యేసు - జాలి రవ్వంత లేకను - కాలు సేతులినుప చీలలతో బిగించ జిమ్మి రక్తంబు గారెను ॥ఏమి॥

8. నాదేవ నాదేవ - నన్నేందుకై విడిచి - నా వంచు మొరబెడితివి - నా యేసు - నమ్మితివి లోబడితివి - వేదనధికంబాయె - నే దిక్కు లేనట్టు - యూదాళి కగుపడితివి ॥ఏమి॥

9. అంధకారము దేశ - మంతట గలిగెను - ఆవరించెను సూర్యుని నా యేసు - ఆలయపు తెరచినిగెను - బంధ స్తంభమునుండి - బహు గొప్ప శబ్దముతో బిలిచెద వేమిట్లను ॥ఏమి॥

10. ఓ తండ్రి నీ చేతి - కొప్పగించుచున్నాను - ఒనరంగ నా యాత్మను - నా యేసు - అని ప్రాణము వీడెను - ఏ తప్పిదంబులేక - నీ పాటు నొందితివి - ఎంతో వింతై నిలుచును ॥ఏమి॥

11. నీ చాత్మ డొకడు నిట్ట - నీర్గి బల్లెంబుతోడ - నీ ప్రక్క బొడిచె చావను - నా యేసు - నీరు నెత్తురు గారెను - ఏచియున్నట్టి కస్తి - కెట్లు నీ యొడలుసైచె - నెంతో చోద్యంబు చూడను ॥ఏమి॥

12. పాపాత్ములలకు పూట-బడిన వల్లనే యింత - పరితాపమరణమాయెను - నా యేసు - ఎరిగే యనుభవించెను - నా పాప ఫలము నిన్ను - వేపాట్లు బెట్టి చంప - నోపితివయ్య ప్రేమను ॥ఏమి॥

13. ఎంత యమూల్యమైన - దెంతయనంతమైన - దెంతయగాధమైనది - నా యేసు - ఎంతో యుచితమైనది - ఎంతో వింతైన ప్రేమ - ఏహ్యలమైన మాకు - ఏల కనపర్చ బడ్డది ॥ఏమి॥

14. ప్రేమాతిశయుడ నేను - ఏ మాత్రుడను నెన్న - నా మానసమున కందను - నా యేసు - ప్రేమ సారంబు తెలియును - పామరాళిని బ్రోచు - క్షేమాధికారి నిన్ను - యేమంచు వర్ణింతును ॥ఏమి॥

212

## పాట - 14

1. మహోత్ముడైన నా ప్రభు
విచిత్ర సిల్వ జూడ నా
యాస్తిన్ నష్టంబుగా నెంచి
గర్వం బణంగ ద్రొక్కుదున్

2. నీ సిల్వ గాక యో దేవా
దేనిన్ బ్రేమింప నీయకు
నన్నాహరించు సర్వమున్
నీ సిల్వకై త్యజింతును.

3. శిరంబు పాద హస్తముల్
సూచించు దుఃఖ ప్రేమలు
మరెన్నడైన గూడెనా
విషాద ప్రేమ లీ గతిన్?

4. ముండ్లన్ దుర్మార్గు లల్లిన
కిరీట మేసు కుండినన్
ఈ భూకిరీటములన్నీ
దానం దూగంగ జాలు నే?

5. లోకంబు నే నర్పించిన
నయోగ్యమైన యీవి యౌ
వింతైన యేసు ప్రేమకై
నా యావజ్జీవ మిత్తును.

6. రక్షింప బడ్డ లోకమా
రక్షింప జావు బొందిన
రక్షకు డేసునిన్ సదా
రావంబుతోడ గొల్వుమా

## పాట - 15

**ఆ రాత్రి మేడగదిలో ఏసుప్రభువు**
**ఆసీనుడాయె ప్రియమౌ సిలువ నీడలో**
**ఆ సిలువ పొందగోరి సిలువవిందు నియమించె** **॥ఆ రాత్రి॥**

1. విరువబడిన ఆ... ఆ...
ఇది నీకొరకు నా శరీరం (2)
పిండబడిన ఆ... ఆ...
ఇది నీకొరకు నా రుధిరం
నిరతంబు స్వీకరించు
నా జ్ఞాపకార్థం (2)
నారాక నీవు మరువకయే
కనిపెట్టుమా ఆ...ఆ... ॥

2. గాయపడిన ఆ... ఆ...
ఇది నీకొరకు సిలువగేయం
సాయపడిన ఆ... ఆ...
ఇద నీకొరకు సిలువరాగం
పరలోకమందు పాడె
ఆ పరమగేయం
ఇహ(లోక)మందు (పాడె)
కృప విందుగా ఆ... ఆ... ॥

## పాట - 16

**పల్లవి : భాసిల్లెను సిలువలో పాపక్షమ - యేసుప్రభో నీ దివ్యక్షమ ॥భాసి॥**

1. కలువరిలో నా పాపము పొంచి - సిలువకు నిన్ను
యాహుతి జేసి - కలుషహరా కరుణించితివి ॥భాసి॥

2. దోషము చేసినది నేనే కదా - మోసములో బ్రతి
కిన నేనే కదా - మోసితివా నా శాప భారం ॥భాసి॥

3. పాపము చేసి గడించితి మరణం - శాపమేగా నే
నార్జించినది - కాపరివై నను బ్రోచితివి ॥భాసి॥

4. ఎందులకో నాపై యీ ప్రేమ అంత దయా స్వామీ నా
మదికి అందులకే భయమొందితిని ॥భాసి॥

5. నీ మరణపు వేదన వృధాకాదు - నామది నీ వేదనలో
మునిగె క్షేమము కలిగెను హృదయములో ॥భాసి॥

6. నమ్మిన వారిని కాదనవనియు - నెమ్మది నొసగెడు
నా ప్రభుడవని - నమ్మితి నీ పాదమ్ములను ॥భాసి॥

## పాట - 17

**పల్లవి : ప్రేమామృత ధారలు చిందిన మన యేసుకు సమమెవరు ఆ...ఆ...**
**ప్రేమయె తానై నిలిచి - ప్రేమోక్తులనే పలికి**
**ప్రేమతో ప్రాణముబెట్టి - ప్రేమనగరికి చనియె ॥ప్రేమా॥**

1. నిశ్చలమైన ప్రేమ మూర్తికి - ఇలలో తావేది ఆ... ఆ...
ప్రేమ ద్రోహులేగాని - ప్రియమున జేరరు వాని
చేరిన చెలికాడగురా - సమయమిదే పరుగిడరా ఆ...ఆ... ॥ప్రేమా॥

2. ఎంత ఘోరపాపాత్ములనైనా - ప్రేమించును రారా ఆ... ఆ...
పాపభారముతో రారా - పాదములపై బడరా
పాపులరక్షకుడేసు - తప్పక నిను రక్షించును ఆ... ఆ... ॥ప్రేమా॥

3. ఇంత గొప్ప రక్షణను - నిర్లక్ష్యము చేసెదవేల ఆ... ఆ...
రక్షణ దిన మిదియేరా - తక్షణమే కనుగొనరా
ఇదియే దేవుని వరము - ముదమారగ చేకొనుము ఆ...ఆ... ॥ప్రేమా॥

## 192 పాట - 18

**ఐదు గాయము లొందినావా - నా కొరకైదు-గాయము లొందినావా**
**= ఐదు గాయముల నా-యాత్మ దలంప నా కారాట మెచ్చినదే - నీ -**
**మైదీ గె నావంటి - మర్త్యుల పాల్జేసి - మరణ మొందితివి గదే ॥ఐదు॥**

1. గార మైన నీ శ-రీర రక్త మిలను - ధారయై కారినదా నా = నేరమా
యయ్యది - భారమై నీ పైని - ఘోరమై యొరిగినదా ॥ఐదు॥
2. అందమౌ నీ తనువు - కంది రక్త స్వేద - బిందువులై రాలెనే - యీ =
చంద మూహింప నా-డెందమ్ము భీతిచే - గొందలమై తూలెనే ॥ఐదు॥
3. ఎల్ల పాపము మోయు - అల్ల దేవుని గొర్రె - పిల్లవు నీవే గదా నా =
వల్లనా నీ కింత - యల్లాట పుట్టెనే - చెల్ల తాళునే నా యెద ॥ఐదు॥
4. భంగమౌనట్టి దు-ష్పాపుల గావ నీ ప్రాణ మర్పించితివా - యీ = సంగతి
జూడ నీ - సాహస మింక నే - భంగి నీ జగతి మరవ ॥ఐదు॥
5. ఆయాసమైన నీ-యాపదలెల్ల నే-నాలోచింపగ నాత్మలో నెడ= బాయక
తద్దివ్యపాద సరోజముల్ - భాసిల్లు నా యాత్మలో ॥ఐదు॥
6. తల్లికైనా మరి-తండ్రికైన నన్న - దమ్ములకైన లేదే - కన్న = పిల్లల కైన
నీ-ప్రేమ పోల్చుద - మన్న - బృథివిలో గానరాదే ॥ఐదు॥
7. ఈ ప్రీతి నీ యోర్మి - నీ మహాత్మ్యం బిల - నెవ్వ రూహింతు రొగి నో హో
ప్రభువా తద్ద - యోత్కట గాంభీర్య - మూహింప నీకే తగు ॥ఐదు॥

## 657 పాట - 19

పల్లవి : **చూడుము గెత్సెమనే - తోటలో నా ప్రియుడు**
**పాపి నాకై విజ్ఞాపన చేసెడి ధ్వని వినబడుచున్నది ॥చూడు॥**

1. దేహ మంతయు నలిగి - శోకము చెందినవాడై
దేవాది దేవుని ఏక సుతుడు పడు వేదనలు నా కొరకే ॥చూడు॥

2. తండ్రీ ఈ పాత్ర తొలగున్ నీచిత్తమైన యెడల
ఎట్లయినను నీ చిత్తము చేయుటకు నన్నప్పగించితి ననెను ॥చూడు॥

3. రక్తపుచెమట వలన మిక్కిలి బాధనొంది
రక్షకుడేసు హృదయము పగులగ విజ్ఞాపనము చేసెనే ॥చూడు॥

4. ముమ్మారు భూమిన్ వ్రాలి మిక్కిలి వేదనచే
మనయేసు ప్రభువు తానే వేడు కొనెను పాపుల విమోచనకొరకే॥చూడు॥

5. ప్రేమామృత వాక్కులచే - ఆదరించెడి ప్రభువు
వేదన సమయమున ఆదరించువారు లేక బాధనొందెను ॥చూడు॥

6. నన్ను తనవలె మార్చెడి ఈ మహా ప్రేమను
తలచి, తలచి హృదయము కరుగగ నే సదా కీర్తించెదను ॥చూడు॥

## 182 పాట - 20

**ఎంతో దుఃఖము బొందితివా నాకొర కెంతో-దుఃఖము పొంది తివా = యెంతో దుఃఖము నీకు - ఎంతో చింతయు నీకు - ఎంతో దిగులయ్యె నాకు-ఆ-పొంతి పిలాతు యూ-దులు నీకు బెట్టిన శ్రమలను దలపోయగా ॥నెంతో॥**

1. వచ్చిరి యూ-దులు-ముచ్చట లాడుచు-నెచ్చట వా డనుచు = నిన్ను-మచ్చరముతో వారి-యిచ్చ వచ్చినట్లు - కొట్టి దూషించినారా॥యెంతో॥

2. సుందరమగు దేహ - మందున దెబ్బలు - గ్రంథులు గట్టినవా = నీవు పొందిన బాధ నా-డెందము తల ప నా-నందములే దాయెను ॥యెంతో॥

3. కొట్టు కొట్టుమని - తిట్టికేల్ దట్టి ని-న్నట్టిట్టు నెట్టుచును = వారు పెట్టు శ్రమలు తుద-మట్టున కోర్చియు బెట్టితివా ప్రాణము ॥యెంతో॥

4. నెపము బెట్టుచు దిట్టి-యపహసించుచు యూద-చపలులు గొట్టినారా=నా-యపరాధములకు నా-పదలను బొంది నీ-కృప నాకు జూపినావా ॥యెంతో॥

5. చక్కని నాయేసు-మిక్కిలి బాధ-నీ కెక్కువ గలిగె నయ్యా = ఆహా - యొక్క దుష్టు డీటె-ప్రక్కను గ్రుచ్చి తన-యక్కస దీర్చు కొనెనా ॥యెంతో॥

6. అన్నదమ్ము లైన-అక్క చెల్లెండ్రైన - కన్న పిత్రాదులైన = నన్ను - ఎన్న డైన ప్రేమించలేరైరి నా-యన్న ప్రేమించినావా ॥యెంతో॥

## 179 పాట - 21

**నా యన్న రాగదే - ఓయేసు తండ్రి - నాయన్న రాఁగదే = నాప్రాణ ధనమా - నా పట్టుకొమ్మా - నా ముద్దు మూట - నాముక్తిబాట - - నా యన్న రాఁగదే = నాయన్న సిలువలో నీ - వాయాసపడిన నాఁటి - నీ యంఘ్రియుగము నిపుడు - నా యాసఁదీరఁ జూతు ॥నా యన్న॥**

1. ఒక తోఁట లోపట - నాఁడు నీవు పడిన - సకల శ్రమ లిచ్చోట = నికటమై యున్నట్లుగా - నిట్టూర్పులతోఁ దలంతు - నకట నా రాతి గుండె - శకలంబై పోవునట్లు ॥నాయన్న॥

2. పరమాశ్చర్యము గాదా - యీలాటి ప్రేమ - ధరణిలో నున్నదా = చురుకౌ ముల్లుల పోట్లకు నీ - శిరము నా వంటి నీచపు - పురుగు కొరకందిచ్చెడు నీ - కరుణన్ దర్శింతు నేఁడు ॥నాయన్న॥

3. ఇచ్ఛక మిది గాదు - మిగులఁ దలపోయ - ముచ్చట దీరదు = అచ్చి వచ్చిన నా యవతారుఁడ నీ ప్రక్క - గ్రుచ్చు గాయము లోపల నేఁ - జొచ్చి నీ ప్రేమఁజూతు ॥నాయన్న॥

4. తల వంచి సిగ్గున - నేఁ జేయు నేర - ముల నెంతు నాలోనఁ = బలుమారు నీ గాయములఁ - గెలికి నిన్ శ్రమపరచు నా - ఖల దోషములకై యిపుడు - విలపించి వేఁడుకొందు ॥నాయన్న॥

## 195 పాట - 22

పల్లవి : **ఎన్నడు గాంచెదమో - యేసుని - నెన్నడు గాంచెదమో = యెన్నడు జూతుము - కన్నె కుమారుని - సన్నుతి జేయుచును ॥ఎన్నడు॥**

1. అంధుల గాచెనట - యెహోవా - నందను డితడౌనట =
పొందుగ బాపాత్ములకొర-కై తన - ప్రాణము విడిచెనట ॥ఎన్నడు॥
2. వేసిరి సిలువనట క్రీస్తుని జేసిరి హేళనట =
డాసిరి యూదులట బల్లెము - దూసిరి ప్రక్కనట ॥ఎన్నడు॥
3. చిందెను రక్తమట - పరమ - సంధుల దెల్పెనట =
నిందల కోర్చెనట - మన దగు - నేరము గాచెనట ॥ఎన్నడు॥
4. ఆపద కోర్చెనట - పాపపు - మోపులు మోసెనట =
కోపము మాన్పెనట - యెహోవా కొడుకై వెలసెనట ॥ఎన్నడు॥
5. అక్షయుడితడెనట - జగతికి - రక్షకుడాయెనట =
దీక్షగ నమ్మిన నరులం - దరికి ని-రీక్షణ దేవుడట ॥ఎన్నడు॥

## 184 పాట - 23

పల్లవి : **ఏమాశ్చర్యము ప్రియులారా - క్రీస్తు మరణము - ప్రేమజూపరె మనసార = ఆ మహాత్ముండు మరణమగురీతి గనుగొన్న - సామాన్యమగు నొక్క జనుని చందము గాదు = ఈ మహిని గల పాప జీవుల-పై మహాకృపజూపి నిత్య-క్షేమ మొసగెడు కొఱకు బలుశ్రమ-చే మృతుండైనాడు స్వేచ్ఛను ॥ఏమాశ్చ॥**

1. కొండలవలె భారమై - లోక పాపములు - దండింపబడె ఘోరమై = నిండు భారము క్రింద - నిలుచున్న వేళను - గుండె దిగులునదనువు = నిండె రక్త పు జెమట - మెండుకొని దుఃఖములతో నా - తండ్రి యీ పాత్రమును నాకడ - నుండి తొలగించుటకు మనసై - యుండినను జేయుమని వేడెను ॥ఏమాశ్చ॥
2. కడు దుర్మార్గుల చేతను - క్రీస్తుండు పట్టు-వడె దానంతటతాను = చెడుగు లెందరు నింద-జేసి మోముపై నుమిసి - వడిముళ్లతో నల్ల=బడిన కిరీటము = తడయ కౌదల బెట్టి కరముల నడుగులను సిలువనిడి మేకులు - దొడిపి ప్రక్కను రక్తజలములు-దొరగ-గుంతయు గ్రుచ్చి రహహా ॥ఏమాశ్చ॥

3. ఇరు పార్శ్వముల నిద్దరి - దొంగల నునిచి - మరణావస్థల బెట్టిరి = నిరపరాధి ప్రభువు - దురితాత్ము లొనరించు - తరుచు బాధల కోర్చి - మరి వారిగరుణించి = యెరుగ రేమి యొనర్తురో యీ - దురిత జీవులు వీరి నోహో-పరమ జనక క్షమించు మని తన-యరుల కొరకై వేడుకొనియెను ॥ఏమాశ్చ॥

## 317 పాట - 24

పల్లవి : **పాపము దలచు సుమీ - పశ్చా-త్తాపము బొందు సుమీ = దాపని యేసుని పాదంబులబడి - పాపము వీడు సుమీ ॥పాపము॥**

1. పాపము చేయకు మీ - యేసుని - గాయము రేపకుమీ = పాయక పాపము చేసిన మనసా - కాయడు యేసు సుమీ ॥పాపము॥
2. గంతులువేయకుమీ - యేసుని - చెంతకు జేరు సుమీ = వింతగ క్రీస్తుని రక్షణ్యామృత - బిందువు గోరు సుమీ ॥పాపము॥
3. ఈ ధర నమ్మకుమీ - ఆత్మకు - శోధన లుడు సుమీ = శోధన మాన్పెడు క్రీస్తును నమ్మి శ్రద్ధగ నుండు సుమీ ॥పాపము॥
4. తెగువబోరాడు సుమీ - రిపునకు బెగ్గిలవద్దు సుమీ = తెగువగు ప్రార్థన = ఖడ్గముబట్టి - పగతుని గెల్వు సుమీ ॥పాపము॥
5. అంతము వచ్చు సుమీ - రక్షణ - అంతలో వెదకు సుమీ = అంతరంగడగు క్రీస్తు రక్షకుని - చెంతను జేరు సుమీ ॥పాపము॥

## 334 పాట - 25

1. ఉన్నట్టు నేను వచ్చెదన్
పాపిష్టు నీవు పిల్వఁగన్
నీ నెత్రుచేత గడ్గుమా
యో గొర్రెపిల్ల దేవుఁడా!

2. ఉన్నట్టు నేను వచ్చెదన్
నే నొప్పుకొందు దప్పులన్
నీ మాటలతో హరించుమా
యో గొర్రెపిల్ల దేవుఁడా!

3. ఉన్నట్టు నేను వచ్చెదన్
దుఃఖంబు బాధపర్చఁగన్
బాపంబుఁ జేయనీకుమా - యో
గొ(ౖరెపిల్ల దేవుఁడా!

4. ఉన్నట్టు నేను వచ్చెదన్
యేసు, కబోది నుండగన్
ఆత్మీయ దృష్టి నీయుమా
యో గొ(ౖరెపిల్ల దేవుఁడా!

5. ఉన్నట్టు నేను వచ్చెదన్
నీ మాట నమ్మునట్టి నన్
మన్నించి చేర్చుకొమ్మయా
యో గొ(ౖరెపిల్ల దేవుఁడా!

6. ఉన్నట్టు నేను వచ్చెదన్
నీ ప్రేమ నన్నుఁబిల్వగన్
నీవాఁడ నౌదు సర్వదా
యో గొ(ౖరెపిల్ల దేవుఁడా!

## 650 పాట - 26

**పల్లవి : ప్రభుయేసుని వదనములో - నా దేవుని రాజ్యములో
పరికించిన శుభదినము - గమనించిన యా క్షణము
పరలోకముకై చిరజీవముకై - ప్రార్థించెను నా హృదయం**

1. దిశలన్నియు తిరిగితిని - నా పాపపు దాహముతో
దౌష్ట్యముతో మసలుచును - దౌర్జన్యము చేయుచును
ధనపీడనతో - మృగవాంఛలతో - దిగజారితి చావునకు ॥ప్రభు॥

2. యేసు నీ రాజ్యములో - భువికేతెంచెడి రోజు
ఈ పాపిని క్షమియించి జ్ఞాపకముతో బ్రోవుమని
ఇల వేడితిని విలపించుచును - ఈడేరును నా వినతి ॥ప్రభు॥

3. పరదైసున ఈ దినమే - నా ఆనంతముతోను - పాల్గొందువు
నీవనుచు - వాగ్దానము చేయుగనే = పరలోకమె నా తుది
వూపిరిగా - పయనించితి ప్రభుకడకు ॥ప్రభు॥

4. పలుమారులు వినుచుంటి - నజరేయును ప్రేమకథ
పరిహాసము చేసితిని - పరమార్థమె మోసమని
పశుప్రాయుడనై జీవించుటచే - ప్రాప్తించెను ఈ సిలువ ॥ప్రభు॥

## 454 పాట - 27

1. నే నీవాఁడనై యుండఁగోరెదన్
యేసు ప్రియ రక్షకా
నీవు చూపు ప్రేమను గాంచితిన్
నన్నుఁ జేర్చు నీదరిన్
**॥నన్నుఁజేర్చు చేర్చు చేర్చు రక్షకా
నీవు పడ్డ సిల్వకున్ -
నన్నుఁజేర్చు చేర్చు చేర్చు రక్షకా
గాయపడ్డ ప్రక్కకున్ ॥**

2. నన్నుఁ బ్రతిష్ఠపర్చుమీ నాథా
నీదు కృపవల్లనే
నాదు నాత్మ నిన్ను నిరీక్షించు
నీ చిత్తంబు నాదగున్

3. నీదు సన్నిదిలో నిఁక నుండ
నెంత తుష్టి నాకగున్
స్నేహితునిగ మాటలాడెదన్
సర్వకర్త ప్రభుతో

4. నీదు దివ్య ప్రేమాతిశయము
ఇహ బుద్ధి కందదు
పరమందున దాని శ్రేష్ఠత
నే ననుభవించెదన్

## 207 పాట - 28

**ఎంత గొప్ప బొబ్బ పుట్టెను దానితో రక్షణ మంతయును సమాప్తమాయెను - ఎంత గొప్ప బొబ్బ పుట్టెను - యేసునకు కల్వరి మెట్టను సంతసముతో సిల్వ గొట్టగ సూర్యుడంధకారమాయెను ॥ఎంత॥**

1. గలిబిలి గలిగె నొకప్పుడు - శిన్యారు బాబెలు కట్టడము కట్టునప్పుడు - పలుకు భాషయు నొక్కటైనను - పలువిధములగు భాషలాయెను నలుదెసలకును జనులు పోయిరి - కలువరిపై కలిసికొనిరి ॥యెంత॥

2. పావనుండగు ప్రభువు మనకొరకై - యా సిలువమీద చావునొందెడు సమయమందున - దేవుడా నా దేవుడా నన్నేల చేయివిడిచితివి యనియా రావముగ మొఱబెట్టెను యె హోవయను దన తండ్రితోను ॥యెంత॥

3. అందు దిమిరము క్రమ్ము గడియయ్యె నా నీతి సూర్యుని నంత చుట్టెను బంధకంబులు - నిందవాయువు లెన్నో వీచెను - కందు యేసుని యావరించెను - పందెముగ నొక కాటువేసెను - పాత సర్పము ప్రభువు యేసును ॥ఎంత॥

4. శాంతమాయె నటంచు బలుకుచును ఆ రక్షకుడు తన స్వంత విలువగు ప్రాణమును వీడెన్ – ఇంతలో నొక భటుడు తనదగు నీటెతో ప్రభు ప్రక్క బొడువగ చెంతజేరెడి పాపులను రక్షించు రక్తపు ధార గారెను ॥ఎంత॥

## పాట - 29

పల్లవి : **యేసు చావొందె సిలువపై – నీ కొరకే నా కొరకే**
**ఎంత గొప్ప శ్రమ నోర్చెను – నీ కొరకే నా కొరకే**

1. నది వలె యేసు రక్తము – సిలువలో నుండి ప్రవహించె
పాపము కడిగి మలినంబు తుడిచె ఆ ప్రశస్త రక్తమే ॥యేసు॥
2. నేడే నీ పాపములొప్పుకో – నీ పాపడాగులు తుడుచుకో
నీ ఆత్మ తనువులు శుద్ధిపరచుకో – క్రీస్తు యేసు రక్తములో ॥యేసు॥
3. పాప శిక్ష పొంద తగియుంటిమి – మన శిక్ష ప్రభువే సహించెను
నలుగగొట్టబడే పొడవబడె నీకై – అంగీకరించు యేసుని ॥యేసు॥

**పశ్చాత్తాప కీర్తన**

## పాట - 30

పల్లవి : **ప్రభువా నీవే నాదు శరణం – ఆశ్రయించితి నీ దివ్య చరణం**

1. అపవాది క్రియలందు బంధినైతిన్
కృప చూపి నను విముక్తిని చేయుము
విపరీత గతి పొంది యుంటిన్ – నీదు ముక్తి ప్రభావింపనిమ్ము
2. మరణచ్ఛాయలు నాపై క్రమ్ముకొనెను
కరుణించి నీదివ్య కాంతినిమ్ము
చెదరిన నీదు ప్రతిరూపం – నాపై సరిచేసి ముద్రించు దేవా
3. నీ న్యాయవిధులన్ని భంగ పరచి
గాయపరచితి నేను అపరాధిని
పరితాపమును పొందుచుంటిన్ – నాదు పాపము క్షమియించు దేవా



ss designers 9247243656 ss designers

4. పాప భారము తోడ అరుదెంచితి
సేద తీర్చుము శాంతి జలములతో
నీ ప్రేమ రుధిరస్రవంతిన్ – శాప భారంబు తొలగించు దేవా

## 343 పాట - 31

**ఇమ్మానుయేలు రక్తము**
**ఇంపైనా యూటగు**
**ఓ పాపి! యందు మున్గుము**
**పాపంబు పోవును**
**॥యేసుండు నాకు మారుగా**
**ఆ సిల్వఁ జావఁగా**
**శ్రీయేసు రక్త మెప్పుడు**
**స్రవించు నాకు గా॥**

2. ఆ యూట మున్గి దొంగయు
హా! శుద్ధుఁ డాయెను
నేనట్టి పాపి నిప్పుడు
నేనందు మున్గుదు

3. నీయొక్క పాప మట్టిదే
నిర్మూల మౌటకు
రక్షించు గొఱ్ఱెపిల్ల! నీ
రక్తంబె చాలును

4. నా నాధు రక్తమందున
నే నమ్మి యుండినన్
నా దేవుని నిండు ప్రేమ
నే నిందుఁ జూచెదన్

5. నా యా యుష్కాల మంతట
నా సంతసం బదే
నా క్రీస్తు యొక్క రొమ్మునన్
నా గాన మిద్దియే

## పాట - 31

పల్లవి : **మనకై యేసు మరణించె – మన పాపముల కొరకే**
**నిత్య జీవము నిచ్చుటకే – సత్యుండు సజీవుడాయె**

1. తృణీకరింపబడె – విసర్జింపబడెను
దుఃఖాక్రాంతుడాయె – వ్యసనముల భరియించెను ॥మన॥

2. మన వ్యసనముల వహించెన్ – మన దుఃఖముల భరించె
మనమెన్నిక చేయకయే – మన ముఖముల ద్రిప్పితిమి ॥మన॥

3. మనయతి క్రమముల కొరకు - మన దోషముల కొరకు
మన నాధుడు శిక్షనొందె - మనకు స్వస్థత కలిగె ||మన||

4. గొఱ్ఱెల వలె తప్పితిమి - పరుగిడితిమి మన దారిన్
అరుదెంచె కాపరియై - అర్పించె ప్రాణమును ||మన||

5. దౌర్జన్యము నొందెను - బాధింపబడెను తన నోరు
తెరువలేదు మనకై క్రయ ధనమీయున్ ||మన||

6. సిలువలో వ్రేలాడెన్ - సమాధిలో నుండె
సజీవుండై లేచెన్ - స్తోత్రము హల్లెలూయ ||మన||

## 183 పాట - 33

**సిలువను మోసితివా - నా కొఱకై కలువరి మెట్టపైకి = సిలువ నా యాత్మలో - బలుమాఱు దలపగా - దాలిమి లేదాయెను - హా యీ - జాలికి మారుగా - నేనేమి సేయుదు - ప్రేమను మరువజాల ||సిలువ||**

1. ఘోరమైనట్టి యీ - భారమైన సిలువ - ధరియించి భుజముపైని = నా - దురితముల్ బాపను - కరుణచే జనుదెంచి - మరణము నొందితివా ||సిలువ||

2. కలువరి మెట్టపై కాలు సేతులెల్ల - చీలలతో గ్రుచ్చిపట్టి = యా - సిలువకు గొట్టగ - విలువైన నీ మేని - రక్తము ప్రవహించెనా ||సిలువ||

3. మెట్టపైన నిన్ను - పెట్టిన బాధ నే - బట్టి తలంపగను = ఆహా పట్టైన నీ ప్రేమ - నెట్టుల మఱతును - కష్టముల్ గలిగినను ||సిలువ||

4. పంచగాయములను - నెంచి యాత్మలోన - నుంచి తలంపగను = హా నా - మించిన దురితముల్ - ద్రుంచి నన్నెంచి ర-క్షింప వచ్చెను భూమికి ||సిలువ||

## పాట - 34

పల్లవి : **ఎందుకో నన్నింతగా నీవు - ప్రేమించితివో దేవా**
**అందుకో నా దీన స్తుతిపాత్ర - హల్లెలూయ యేసయ్యా**

1. నా పాపము బాప - నరరూపివైనావు
నా శాపము మాప - నలిగి వ్రేలాడితివి
నాకు చాలిన దేవుడవు నీవే - నా స్థానములో నీవే ॥హల్లె॥

2. నీ రూపము నాలో నిర్మించియున్నావు
నీ పోలికలోనే - నివసించుచున్నావు
నీవు నన్ను ఎన్నుకొన్నావు - నా కొరకై నీ కృపలో ॥హల్లె॥

3. నా శ్రమలు సహించి - నా ఆశ్రయమైనావు
నా వ్యధలు భరించి నన్నాదుకొన్నావు
నన్ను నీలో చూచుకొన్నావు - నను దాచియున్నావు ॥హల్లె॥

4. నీ సన్నిధి నాలో - నా సర్వము నీలో
నీ సంపద నాలో - నా సర్వస్వము నీలో
నీవు నేను ఏకమగు వరకు - నన్ను విడువనంటివో దేవా ॥హల్లె॥

5. నా మనవులు ముందే - నీ మనస్సులో నెరవేరె
నా మనుగడ ముందే - నీ గ్రంథములో నుండె
ఏమి అద్భుత ప్రేమ సంకల్పం - నేనేమి చెల్లింతున్ ॥హల్లె॥

**340**

## పాట - 35

1. సిల్వచెంత నేసువా
చేర్చి నన్ను నుంచు
కల్వరిన్ స్రవించెడు
కాల్వలో నన్ముంచు

**॥సిల్వకే సిల్వకే**
**చెల్లునా విముక్తి**
**చెల్వ మొప్ప నద్దరిన్**
**జేర నాకు ముక్తి॥**

ss designers 9247243656 ss designers

2. కంపితాత్ము నంధునై
కానలేక యుండ
సొంపు మీర బ్రోచితి
సూర్యతేజ స్కుండు
3. దేవ గొఱ్ఱెపిల్ల నీ
దీప్తి నాకు జూపు
నీ వధా ప్రభావముల్
పావనుండ నేర్పు
4. నేనిరీక్షణంబుతో
నెప్డు వేచి యుందున్
భూనితాంత వారధిన్
బూని యీది మన్దున్

## పాట - 36

పల్లవి: **పాపిని యేసుప్రభో - నే పాపిని యేసుప్రభో**
**నీ రక్తపు ధారలచే నన్ను కడుగుము యేసుప్రభో**

1. పాపము మోసితివే - నా శాపము బాపితివే
నీ మహిమకు పిలచితివే - నీకు స్తోత్రము యేసుప్రభు ॥పాపిని॥
2. చిందిన రక్తమున - నే పొందితి స్వస్థతను
రానుంటిని నీ దరికి - మన్నించుము యేసుప్రభు ॥పాపిని॥
3. మంటిని యేసు ప్రభు - కనుగొంటిని నీ కృపను
రానుంటిని నీ దరికి నను గావుము యేసుప్రభు ॥పాపిని॥

190

## పాట - 37

**ఆహా యెంతటి శ్రమల బొందితి-వయ్యో - దాహమాయెను నీకు సిల్వపై = ద్రోహులందరు గూడి రయ్యయ్యో - నీదు - దేహంబు బాధించి రయ్యయ్యో ॥ఆహా॥**

1. దుష్కర్మలకు నప్పగించెనా-యూద-యిస్కరియోత నెడి శిష్యుడు =
తస్కరించినవాని భంగిన నిన్ను - నిష్కారణముగాను బట్టిరా ॥ఆహా॥
2. కలుషాత్ములందరు గూడిరా-నిన్ను-బలువిధంబుల హింసబెట్టిరా =
తలపై ముళ్ల కిరీటముంచి యూ-సిలువ నీతోనే మోయించిరా ॥ఆహా॥
3. కాలుసేతులయందు వారలు-ఇనుప-చీలల దిగగొట్టిరయ్యయ్యో =
జాలి - సుమంతైన జూపక-వారు-గేలిజేయుచు బాధపెట్టిరా ॥ఆహా॥

SS designers 9247243656 SS designers

4. బాధ తగ్గింప రాణువా వారలు – నీకు చేదు ద్రాక్షరసము నివ్వగా =
నీదు మనస్సు దాని నొల్లక గొప్ప – వేదనలు భరియించెనే ॥ఆహా॥

## పాట - 38

పల్లవి : **ఎంత దూరము మోయించెదరు స్వామి**
**కింత సిలువనెత్తి సుంతైన దయలేక** ॥ఎంత॥

1. ఒంటిగా ప్రార్థించి ఉపవాసముల జేసి
కంటి నిదురలేక కలతజెందిన ప్రభుని ॥ఎంత॥
2. సొమ్ము నాశించి గురన్ అమ్ముకొన్న యూద
నమ్మించి మీకిచ్చె నిమ్మానుయేలును ॥ఎంత॥
3. కరములు జోడించి కడకు గెత్సెమనిలో
పరమతండ్రిని నేడు నిరపరాధిని పట్టి ॥ఎంత॥
4. పిరికి పిలాతుని బెదరించి యదలించి
యెరూషలేం వీధుల నేసుని ద్రిప్పుచు ॥ఎంత॥
5. ఒడలలసి నా ప్రభువు తడబడుచుండగా
ఘడియ ఘడియకు తట్టి గట్టిగ కొట్టుచు ॥ఎంత॥
6. కలువరి గిరి వరకు సిలువ మోయలేక
అలసిన ప్రభుజంప నాలస్యమును జేసి ॥ఎంత॥
7. యేసు నీకొరకై నేడ్చుటకంటెను
దోషినని గ్రహించి దోసిలొగ్గుటె మేలు ॥ఎంత॥

## పాట - 39

పల్లవి : **సిల్వలో నాకై కార్చెను యేసురక్తము**
**శిలనైన నన్ను మార్చెను యేసు రక్తము**
**యేసురక్తము ప్రభు యేసు రక్తము**
**అమూల్యమైన రక్తము యేసురక్తము**

1. సమకూర్చు నన్ను తండ్రితో యేసురక్తము
సంధిచేసి చేర్చును యేసు రక్తము
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
ఐక్యపరచును తండ్రితో యేసురక్తము

2. సమాధాన పరచును యేసు రక్తము
సమస్యలను తీర్చును యేసు రక్తము
యేసురక్తము ప్రభు యేసు రక్తము
శక్తిబలమునిచ్చును యేసు రక్తము

3. నీతిమంతులుగా చేయును యేసు రక్తము
దుర్నీతినంతబాపును యేసు రక్తము
యేసురక్తము ప్రభు యేసు రక్తము
నిబంధన నిలుపు రక్తము యేసు రక్తము.

4. రోగములను బాపును యేసు రక్తము
దురాత్మల పారద్రోలును యేసు రక్తము
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
శక్తి బలము నిచ్చును యేసు రక్తము

## 339 పాట - 40

1. ఎంత పాపినైనను
యేసు చేర్చుకొనును
అంచు నీ సువార్తను
అంతట జాటించుడి

**॥హల్లెలూయ హల్లెలూయ
యెంత పాపినైనను
యేసు చేర్చుకొనున
టంచు ప్రకటించుడి ॥**

2. మెండుగా క్షమాపణన్
పూర్ణ సమాధానము
నెంతపాపికైన దా
నిచ్చి చేర్చుకొనును

3. తన దివ్య సిల్వచే
దీసి పాప శాపమున్
నన్ బవిత్ర పర్చెను
నాకు హాయి నిచ్చెను

ss designers 92247 3656 ss designers

4. ఘోర పాపినైనను
నన్ను జేర్చుకొనును
పూర్ణసిద్ధి నిచ్చును
స్వర్గమందు జేర్చును.

## 679 పాట - 41

పల్లవి : **ఆశ్చర్యమైన ప్రేమ - కల్వరిలోని ప్రేమ**
**మరణముకంటె-బలమైన ప్రేమది - నన్ను జయించె నీ ప్రేమ**

1. పరమును వీడిన ప్రేమ - ధరలో - పాపిని వెదకిన ప్రేమ
నన్ను కరుణించి - ఆదరించి - సేదదీర్చి - నిత్యజీవమిచ్చె ॥ఆశ్చర్య॥
2. పావన యేసుని ప్రేమ - సిలువలో - పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి - జీవమిచ్చి - జయమిచ్చి - తన మహిమనిచ్చె ॥ఆశ్చర్య॥
3. శ్రమలు సహించిన ప్రేమ - నాకై - శాపము నోర్చిన ప్రేమ
విడనాడని ప్రేమది - ఎన్నడూ ఎడబాయదు ॥ఆశ్చర్య॥
4. నా స్థితి జూచిన ప్రేమ - నాపై - జాలిని జూపిన ప్రేమ
నాకై పరుగెత్తి కౌగిలించి ముద్దాడి - కన్నీటిని తుడిచే ॥ఆశ్చర్య॥

## 694 పాట - 42

సిలువ రక్తధారలు ప్రవహించుచున్నవి
ఎవరైనా దానిలో మున్గిన శుద్ధినొందెదరు

నే నమ్ముదున్ నేనెరుగుదున్ యేసు నా కొరకు
నే నమ్ముదున్ నేనెరుగుదున్ యేసు నీ కొరకు

సిలువలోన బలియాయే నిన్ను రక్షింపను
సిలువలోన బలియాయే నన్ను రక్షింపను... ఆమేన్ !

## పాట - 43

పల్లవి : **ఇదిగో దేవా నా జీవితం - ఆపాదమస్తకం నీకంకితం (2)**
**శరణం - నీ చరణం - శరణం - నీ చరణం**



ss designers 9247243656 ss designers

1. పలుమార్లు వైదొలగినాను - పరలోక దర్శనము నుండి
విలువైన నీ దివ్య పిలుపుకు - నేతగినట్లు జీవించనైతి (2)
అయినా నీ ప్రేమతో నన్ను దరిచేర్చినావు
అందుకే గైకొనుమో దేవా ఈ నా శేష జీవితం ॥ఇది॥

2. నీ పాదముల చెంత చేరి - నీ చిత్తంబు నేనెరుగ నేర్పు
నీ హృదయ భారంబు - నొసగి - ప్రార్థించి పనిచేయనిమ్ము (2)
ఆగిపోక సాగిపోయే ప్రియ సుతునిగ పనిచేయనిమ్ము
ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నన్నుండ నిమ్ము (2) ॥ఇది॥

3. విస్తార పంట పొలము నుండి - కష్టించి పనిచేయ నేర్పు (2)
కన్నీటితో విత్తు మనసు - కలకాలం మరి నాకునొసగు
క్షేమ క్షామ కాలమైన నిన్ను - ఘనపరచు బ్రతుకునిమ్మయ (2)
నశియించు ఆత్మలన్ నీ దరిచేర్చు కృపనిమ్మయా ॥ఇది॥

## పాట - 44

పల్లవి : **జీవనదిని - నా హృదయములో - ప్రవహింపజేయుమయా**

1. శరీర క్రియలన్నియు - నాలో నశియింప జేయుమయా
2. బలహీన సమయములో - నీ బలము ప్రసాదించుమూ
3. ఎండిన ఎముకలన్నియూ - తిరిగి జీవింపజేయుమయా
4. ఆత్మీయ వరములతో నన్ను అభిషేకం చేయుమయా
5. హల్లెలూయా హల్లెలూయా ఆమెన్ ఆమెన్ (2)

## పాట - 45

పల్లవి : **ఓ సంఘమా సర్వాంగమా పరలోక రాజ్యపు - ప్రతిబింబమా**
**మెస్సయ్యను - ఎదుర్కొనగా - నీతి నలంకరించి సిద్ధపడుమా**
**ఓ సంఘమా వినుమా...** ॥ఓ సంఘ॥

1. రాణి ఓఫీరు అపరంజితో – స్వర్ణ వివర్ణ వస్త్ర ధారణతో
వీణా వాయిద్య తరంగాలతో – ప్రాణేశ్వరుని ప్రసన్నతతో
ఆనంద తైల సుగంధాభిషేకము – పొందితివే యేసునందు ॥ఓ సంఘ॥

2. క్రీస్తే నిను ప్రేమించెనని – తన ప్రాణ మర్పించెనని స్పష్టపరచె
నిర్దోషముగా ముడత కళంకము లేనిదిగా మహిమ యుక్తంబుగా
నిలుప గోరె యేసువా సహింతువా తీర్పునాడు ॥ఓ సంఘ॥

3. చీకటిలోనుండి వెలుగునకు లోకమునుండి వెలుపలకు శ్రీకర్త
గుణాతిశయములను – ప్రకటించుటకే పిలచెనని – గుర్తించుచుంటివా
– క్రియలను గంటివా సజీవముగా నున్నావా ॥ఓ సంఘ॥

4. వ్యభిచారులు నరహంతకులు – పోకిరి చేష్టల డాంబికులు
అబద్ధజనకుని యానసము – యెజిబెలు నీ మధ్య నివసించెనా
కృపావరములు–ఆత్మల భారములు–ఉజ్జీవదాహము కలదా ॥ఓ సంఘ॥

5. చల్లగనైనా వెచ్చగనూ – ఉండిన నీకది మేలగును నులి వెచ్చని స్థితి
నీకుండిన బయటకు ఉమ్మివేయ బడుదువేమో నీ మనస్సు మార్చుకో
తొలిప్రేమ కూర్చుకో ఆసక్తితో రక్షణ పొందుమా ॥ఓ సంఘ॥

6. కడపటి బూర మ్రోగగనే కనురెప్పపాటున మారుదువా
వడిగా మేఘాసీనుడవై నడియాకాశము పోగలనా – గొర్రెపిల్ల సంఘమా
క్రీస్తు రాజు సంఘమా – రారాజు నెదుర్కొన గలవా ॥ఓ సంఘ॥

## పాట - 46

పల్లవి : **పరవాసినినే జగమున ప్రభువా నడుచుచున్నాను – నా దారిన్ నాగురి**
**నీవె నా ప్రభువా – నీ దరినే చేరెదను నేను ॥పర॥**

1. లోకమంతా నాదని యెంచి – బంధుమిత్రులే ప్రియులనుకొంటిని
అంతయు మోసమేగా – వ్యర్థము సర్వము యిలలో ॥పర॥

2. ధన సంపదలు గౌరవములు గతించి పోవు నీ లోకమున
పాపము నిండె జగములో – శాపము చేకూర్చుకొనే లోకము ॥పర॥

3. తెలుపుము నా అంతమునాకు – తెలుపుము నా ఆయువు యెంతో
తెలుపుము యెంత అల్పుడనో – విరిగి నలిగి యున్నాను నేను ॥పర॥

4. ఆ దినము ప్రభు గుర్తెరిగితిని – నీ రక్తముచే మార్చబడితిని
క్షమాపణ పొందితిననగా – మహానందము కలిగెనాలో (2) ॥పర॥

5. యాత్రికుడనే నీ లోకములో – శిలువ మోయుచు సాగెదనిలలో
అమూల్యమైన ధనముగా – పొందితిని నేను – యేసునే (2) ॥పర॥

6. నా నేత్రములు మూయబడగ – నాదు యాత్ర ముగియునిలలో
చేరుదున్ పరలోక దేశము – ఆనందములో యేసుతో ॥పర॥

## పాట - 47

**అదిగదిగో అల్లదిగో – కల్వరి మెట్టకు దారదిగో**
**ఆ ప్రభుని వేసిన సిలువదిగో**

1. గెత్సేమనె ఒక తోటదిగో – ఆ తోటలో ప్రార్ధన స్థలమదిగో
అచటనే యుండి ప్రార్థించుడని – పలికిన క్రీస్తు మాటదిగో ॥అది॥

2. శిష్యులలో ఇస్కరియోతు – యూదాయను ఒక ఘాతకుడు
ప్రభువును యూదులకప్పగింప – పెట్టిన దొంగ ముద్దదిగో ॥అది॥

3. లేఖనము నెరవేరుటకై – ఈ లోకపు పాపము పోవుటకై
పావనుడేసుని రక్తమునుగల – ముప్పది రూకల మూటదిగో ॥అది॥

4. చలికాచుకొనే గుంపదిగో – ఆ పేతురు బొంకిన స్థలమదిగో
మూడవసారి బొంకిన వెంటనే – కొక్కొరొకోయను కూతదిగో ॥అది॥

5. యూదుల రాజువు నీవేనా – మోదముతో నీవన్నట్టే
నీలో దోషము కనుగొనలేక – చేతులు కడిగిన పిలాతుడడిగో ॥అది॥

6. గొల్గొతా స్థల అద్దరిన – ఆ ఇద్దరు దొంగల మధ్యమున
సాక్షాత్తు యెహోవా తనయుని – సిలువను వేసిరి చూడదిగో ॥అది॥

7. గొల్లున ఏడ్చిన తల్లదిగో – ఆ తల్లికి చెప్పిన మాటదిగో
యూదుల రాజా దిగిరమ్మనుచూ – హేళన చేసిన మూకదిగో ॥అది॥

8. దాహము గొనుచున్నాననుచూ – ప్రాణము విడిచెను పావనుడు
పరిశుద్ధుడు మన రక్షకుడేసు – మనమది యేమో గమనించు ॥అది॥

## పాట - 48

పల్లవి : **కుమ్మరీ ఓ కుమ్మరీ జగదుత్పత్తిదారి**
**జిగటమన్నైన నా వంక చల్లగ చూడుమయ్యా...**

1. పనికిరాని పాత్రనని – పారవేయకుమా – పొంగిపొరలు పాత్రగాజేసి
నన్ను నింపుమా – సువార్తలోని పాత్రలన్నీ – శ్రీ యేసున్ పొగడుచుండ
సాక్షిగ నుండు పాత్రగజేసి – సత్యముతో నింపుము తండ్రి ॥కుమ్మరీ॥

2. విలువలేని పాత్రన్ నేను కొనువారు లేరెవ్వరూ –
వెలలేని నీదురక్తంబుతో వెలుగొందు పాత్రగజేసి
ఆటంకముల నుండి తప్పించి నన్ను – ఎల్లప్పుడు కావుమయ్యా –
పగిలియున్న పాత్రన్ నేను సరిజేసి వాడుమయ్యా ॥కుమ్మరీ॥

3. లోకాశతో నిండి ఉప్పొంగుచు మార్గంబునే తప్పితిన్ –
మనుష్యేచ్ఛలన్నియున్ – స్థిరమనుచు నే మనశ్శాంతి కోల్పోతిని
పోగొట్టుకొన్న పాత్రయనుచు – పరుగెత్తి నను పట్టితీ
ప్రాణంబు నాలో నున్నప్పుడే – నీ పాదంబుల్ నే పట్టితిన్ ॥కుమ్మరీ॥

## పాట - 49

పల్లవి : **సిలువలో ఆ సిలువలో – ఆ ఘోర కల్వరిలో**
**తులువల మధ్యలో – వ్రేలాడిన యేసయ్యా**
**వెలియైన యేసయ్యా – బలియైన యేసయ్యా**
**నిలువెల్ల నలిగితివా – నీవెంతో అలసితివా**

1. నేరము చేయని నీవు – ఈ ఘోర పాపికొరకు
భారమైన సిలువ మోయలేక మోసావు
కొరడాలు చెళ్ళని చీల్చెనే – నీ సుందర దేహమునే
తడిపెను నీ తనువునే – రుధిరంపు ధారలే ॥వెలి॥

2. వధకు సిద్ధమైన గొఱ్ఱెపిల్ల వోలె
మోమున ఉమ్మి వేయ - మౌనివైనావే
దూషించి అపహసించి - హింసించిరా నిన్ను
ఊహకు అందదు - నీ త్యాగ మేసయ్యా ॥వెలి॥

3. నాదు పాపమే నిన్ను - సిలువకు గురిచేసెన్
నాదు దోషమే నిన్ను - అణువణువున హింసించెన్
సిలువను చేరెదను - విరిగిన హృదయము తోడను ॥వెలి॥

## పాట - 50

పల్లవి : **క్రీస్తు లేచెను హల్లెలూయ - క్రీస్తు నన్ను లేపును = ఇద్దియె సునాద సత్యము - ఇలను చాటుడి నిత్యము** ॥క్రీస్తు॥

1. మృతుల పునరుత్థాన పంటకు - ప్రథమ ఫలమగు క్రీస్తులో =
మృతులు లేతురు నేను లేతును - నాదు వరుసలో నిజమిది ॥క్రీస్తు॥

2. పాపమరణ నరకబలములు - ప్రభుని శక్తికి ఓడెను =
పాపినగు నను బ్రోవ క్రీస్తుని - ప్రాణదాన ప్రభావము ॥క్రీస్తు॥

3. మరణమా! నీ ముల్లు యెక్కడ? - మరణమా! నీ జయమెక్కడ?
మరణమా! నీ ముల్లు విరిగెను - మహిమ క్రీస్తులో నిప్పుడు ॥క్రీస్తు॥

4. శిలయు ముద్రయు బలిమి కావలి - గలిబిలాయెను రాత్రిలో =
ఇలయు పరమును కలుసుకొనియెను - గొలుపునొందిన క్రీస్తులో ॥క్రీస్తు॥

5. మృతులు నీదగువారలందరు - బ్రతికి లేతురు సత్యము =
ప్రేతలను జీవింపజేయును - పృథివి క్రీస్తుని విజయము ॥క్రీస్తు॥

6. స్తుతియు మహిమయు ఘనత నీకె - స్తుతికై పాత్రుడ రక్షకా =
స్వంత రక్తము చిందితివి నా - స్వామి యిదె నా యంజలి ॥క్రీస్తు॥

SS designers 9247243656 SS designers

## పాట - 51

పల్లవి : **గగనము చీల్చుకొని యేసు - ఘనులను తీసుకొని**
**వేలాది దూతలతో భువికి వేగమె రానుండె**

1. పరలోక పెద్దలతో - పరివారముతో కదలి
ధరసంఘ వధువునకై - తరలెను వరుడదిగో ॥గగనము॥

2. మొదటగను గొఱ్ఱెగను - ముదమారగ వచ్చెను
కొదమసింహపురీతి - కదలెను గర్జనతో ॥గగనము॥

3. కనిపెట్టు భక్తాళి - కనురెప్పలో మారెదరు
ప్రథమమున లేచెదరు - పరిశుద్ధులు మృతులు ॥గగనము॥

4. ఆకాశ మధ్యమున - ప్రకాశమానుండై
లోకాన రారాజై - శోకము తొలగించున్ ॥గగనము॥

## పాట - 52

పల్లవి : **గీతం గీతం జయ జయగీతం - చేయితట్టి పాడెదము**

అ.ప. : యేసురాజు లేచెను హల్లెలూయ - జయమార్భటించెదము

1. చూడు సమాధిని మూసిన రాయి - దొరలింపబడెను
అందు వేసిన ముద్ర, కావలి నిల్చెను - నా దైవసుతుని ముందు ॥గీతం॥

2. వలదు వలదు ఏడువ వలదు - వెళ్ళుడి గలిలయకు
తాను చెప్పినవిధమున తిరిగి లేచెను - పరుగిడి ప్రకటించుడి ॥గీతం॥

3. అన్న, కయప, వారల సభయు - అదరుచు పరుగిడిరి
ఇంక దూత గణముల ధ్వనిని వినుచు - వణకుచు భయపడిరి ॥గీతం॥

4. గుమ్మముల్ తెరచి చక్కగ నడువుడి - జయ వీరుడు రాగ
మీ మేళ తాళ వాద్యముల్ బూర - లెత్తి ధ్వనించుడి ॥గీతం॥

## పాట - 53

జయ జయ యేసు జయ యేసు - జయ జయ క్రీస్తు జయ క్రీస్తు
జయ జయ రాజా జయ రాజా - జయ జయ స్తోత్రం జయ స్తోత్రం

1. మరణము గెల్చిన జయ యేసు - మరణము ఓడెను జయ యేసు
పరమ బలమొసగు జయ యేసు - శరణము నీవే జయ యేసు

2. సమాధి గెల్చిన జయ యేసు - సమాధి ఓడెను జయ యేసు
క్షమించుము నను జయ యేసు - అమరమూర్తివి జయ యేసు

3. సాతాను గెల్చిన జయ యేసు - సాతాను ఓడెను జయ యేసు
పాతవి గతియించె జయ యేసు - దాతవు నీవే జయ యేసు

4. బండను గెల్చిన జయ యేసు - బండయు ఓడెను జయ యేసు
బండలు దీయుము జయ యేసు - అండకు జేర్చుము జయ యేసు

5. ముద్రను గెల్చిన జయ యేసు - ముద్రయు ఓడెను జయ యేసు
ముద్రలు జీల్చుము జయ యేసు - ముద్రించుము నను జయ యేసు

6. కావలిగెల్చిన జయ యేసు - కావలి ఓడెను జయ యేసు
సేవలో బలమును జయ యేసు - జీవము నీవే జయ యేసు

7. దయ్యాల గెల్చిన జయ యేసు - దయ్యాలు ఓడెను జయ యేసు
కయ్యము కలిగిన జయ యేసు - అయ్యో నీవే జయ యేసు

## పాట - 54

పల్లవి : **విజయంబు విజయంబు-విజయంబు మా యేసు-నిజమే మృత్యువు గెల్చి-నేడు వేంచేసె =యజమాను డెల్ల ప్ర-యాసము లెడబాప-స్వజనుల రక్షింప-సమసె సిలువమీద ॥విజయం॥**

1. విజయంబు విజయంబు - విజయంబు మానవుల - వృజిన నివృత్తిని-విభు డొనరింపన్ = గుజనులచే నతడు క్రూర మరణము నొంది- విజిత మృత్యువునుండి - విజయుండై వేంచేసె ॥విజయం॥

2. విజయంబు విజయంబు - విజయంబు మా యేసు భుజము మీదను మోయు-బరిపాలనంబు=కుజము మీదను బ్రాణ త్యజనము జేసెను - ధ్వజము మోయుచు సిల్వ-పాప మోడింతము ॥విజయం॥

3. విజయంబు విజయంబు - విజయంబు బికను మాక-పజయము కాకుండ - ప్రభు యేసుక్రీస్తు = సుజనత్వమున వైరి-వజ్రము గెల్వగజేసి-నిజముగ బరలోక-నిలయంబులో నిల్పు ॥విజయం॥

4. విజయంబు విజయంబు - విజయంబనెడి పాట-నిజభక్తితో మనము - నేర్చినవాని = భజియించుదము భూన-భములు తా బాలించు-అజిత జీవ ప్రదు-డమరత్వ మిడు మనకు ॥విజయం॥

## పాట - 55

పల్లవి : **యేసురాజుగా వచ్చుచున్నాడు**
**భూలోకమంత తెలుసుకుంటారు**
**రవికోటి తేజుడు - రమ్యమైన దేవుడు**
**రారాజుగా వచ్చుచున్నాడు**

1. మేఘాలమీద యేసు వచ్చుచున్నాడు - పరిశుద్ధులందరిని తీసుకుపోతాడు లోకమంతట శ్రమకాలం విడువబడుట బహుఘోరం ॥యేసు॥

2. యేడేండ్లు పరిశుద్ధులకు విందువబోతుంది - ఏడేండ్లు లోకం మీదికి శ్రమ రాబోతుంది-ఈ సువార్త మూయబడున్ వాక్యమే కరువగును ॥యేసు॥

3. వెయ్యేండ్లు ఇలపై యేసు రాజ్యమేలును - ఈలోక రాజ్యాలన్నీ ఆయన ఏలును నీతి శాంతి వర్ధిల్లును న్యాయమే కనబడును ॥యేసు॥

4. ఈలోక దేవతలన్ని ఆయన ముందర సాగిలపడి నమస్కరించి గడగడలాడును వంగని ప్రతి మోకాలు యేసయ్య ఎదుట వంగిపోవును ॥యేసు॥

5. క్రైస్తవుడా మరువవద్దు - దేవుని రాకడ కనిపెట్టి ప్రార్థన చేసి సిద్ధముగా నుండు రెప్పపాటున మారాలి యేసయ్య చెంతచేరాలి ॥యేసు॥

## పాట - 56

**విజయగీతముల్ పాడరే - క్రీస్తుకు జయ - విజయగీతముల్ పాడరే = వృజిన మంతటి మీద - విజయ మిచ్చెడు దేవ - నిజకుమారుని నామమున్ - హృదయములతో - భజన జేయుచు నిత్యమున్ ॥విజయ॥**

1. మంగళముగ యేసుడే - మనకు రక్షణ - శృంగమై మరి నిల్చెను - నింగిన్ విడిచి వచ్చెను - శత్రుని యుద్ధ - రంగమందున గెల్చెను = రంగు మీరగదన - రక్తబలము వలన - పొంగు నణగజేసెను - సాతానుని బల్ - క్రుంగ నలిపి చీల్చెను॥విజయ॥
2. పాపముల్ దొలగింపను - మనలను దన స్వ - రూపంబునకు మార్చను - శాపం బంతయు నోర్చెను - దేవుని న్యాయ - కోపమున్ భరియించెను = పాప మెరుగని యేసు పాపమై మనకొరకు - పాపయాగము దీర్చెను - దేవుని నీతిన్ - ధీరుండై నెరవేర్చెను ॥విజయ॥
3. సిలువ మరణము నొందియు - మనలను దనకై - గెలువన్ లేచిన వానికి - చెలువుగన్ విమలాత్ముని - ప్రేమను మనలో - నిలువన్ జేసిన వానికి = కొలువు జేతుమెగాని - ఇలను మరువక వాని - సిలువ మోయుచు నీ కృపా - రక్షణ చాల - విలువ గలదని చాటుచు ॥విజయ॥

## పాట - 57

**ఓ నీతి సూర్యుడా క్రీస్తేసునాథుడా ! నీదివ్య కాంతిని నాలో ఉదయింప జేయుమా ప్రభూ! నన్ను వెలిగించుమా ॥ఓ నీతి॥**

1. నేనే లోకానికి వెలుగై యున్నానని -
మీరు లోకానికి వెలుగైయుండాలని =
ఆదేశించినావు గాన నాలో ఉదయించుమా ప్రభూ -
నన్ను వెలగించుమా ॥ఓ నీతి॥

2. నా యంతరంగమున్ ఏమూలన్ వెదకిన –
అత్యంత పాపపు గాడాంధకారమే =
నన్నావరించెగావున –
నాలో ఉదయించుమా ప్రభూ నన్ను వెలగించుమా ||ఓ నీతి||

3. నా యోచనలనెల్లన్ ఎంచెంచి చూచిన –
దైవానుకులమౌ ఏమంచి యోచన =
కాన్పించలేదు కావున –
నాలో ఉదయించుమా ప్రభూ – నన్ను వెలిగించుమా ||ఓ నీతి||

4. నా క్రియలన్నింటిని పరికించి చూచిన –
విశ్వాస సహితమౌ సత్క్రియల జాడయే =
కాన్పించలేదు గావున –
నాలో ఉదయించుమా ప్రభూ – నన్ను వెలిగించుమా ||ఓ నీతి||

5. నా జీవితంబునే తూకంబు వేసిన –
నీ నీతి త్రాసులో సరితూగ బోదని =
నేనెరిగియుంటి కావున –
నాలో ఉదయించుమా ప్రభూ – నన్ను వెలిగించుమా ||ఓ నీతి||

6. నీజీవ వాక్యములన్ చేబూని ఈ ధరన్ –
నీ జీవజ్యోతిగా ప్రకాశించునట్లు
ఈ దీన  పాపిన్ మార్చగ నాలో
వుదయించుమా ప్రభూ – నన్ను వెలిగించుమా ||ఓ నీతి||

## పాట - 58

పల్లవి : **ప్రభువా నీవే నాదు శరణం – ఆశ్రయించితి నీ దివ్య చరణం**

1. అపవాది క్రియలందు బంధినైతిన్
కృప చూపి నను విముక్తిని చేయుము
విపరీత గతి పొంది యుంటిన్ – నీదు ముక్తి ప్రభావింపనిమ్ము



ssdesigners 9247243656 ssdesigners

2. మరణచ్ఛాయలు నాపై క్రమ్ముకొనెను
కరుణించి నీదివ్య కాంతినిమ్ము
చెదరిన నీదు ప్రతిరూపం – నాపై సరిచేసి ముద్రించు దేవా

3. నీ న్యాయవిధులన్ని భంగ పరచి
గాయపరచితి నేను అపరాధిని
పరితాపమును పొందుచుంటిన్ – నాదు పాపము క్షమియించు దేవా

4. పాప భారము తోడ అరుదెంచితి
సేద తీర్చుము శాంతి జలములతో
నీ ప్రేమ రుధిరాశ్రవంతిన్ – శాప భారంబు తొలగించు దేవా

## పాట - 59

యేసన్న వస్తాడన్న మనల తీసుకుపోతాడన్న
బొమ్మలకు మ్రొక్కబోకన్న (2)

కోరస్: **రాయిలో లేదన్నా – జీవమే తానన్నా**
**మట్టివి నీవన్నా – కుమ్మరే తానన్నా**
**ఓ ప్రాణమే దానమిచ్చి పరలోకం చేరాడన్నా**

1. పెరిగెను పాపము – తరిగెను ప్రేమలు
పొరుగును ఓర్వని – గుణములు కరిగెను
ఓ... నమ్ముము నిత్యము – మరణము నీకని
ఎరుగుము క్రీస్తుని – ఎపుడు తప్పదని

2. నోవాహు దినములను – పోలిన రోజులివి
మోసము ద్వేషము – కాలము తేలగా
ఓ... పాపము మెండుగా – లోకము నిండుగా
కాపరి లేకున్నా – ఓ బ్రతుకే సున్నా

3. నీతిని మాలిన – అనీతి గొరియలతో
పాపము చేసిన – నీగతి ఏమన్నా
ఓ... మరువకు యేసుని – మళ్ళీ రాకడ
సమయము లేదన్నా – సాక్ష్యమే లేకున్నా

## పాట - 60

పల్లవి : **నా జీవిత కాలమంత నా ప్రభుతో నుండెదను**
**నన్ను పిలిచిన ప్రభుతో నే సాగిపోవుదున్**

1. కొండల్లో కోనల్లో తిరిగిన వేళ (2)
నే కొండల్లో కోనల్లో తిరిగిన వేళ
నా అండ నుండి మెండుగా నను నడిపిన వాడు
**కోరస్ :** బ్రతికినా ప్రభుకొరకే చావైతే మరీ లాభము

2. కరవు కాటకంబులు భూకంపములు (2)
కాలరాచి నోరుచాచి నన్ను మ్రింగిన
**కోరస్ :** బ్రతికినా ప్రభుకొరకే చావైతే మరీ లాభము

3. వ్యాధి బాధలు నన్ను ఆవరించినా (2)
దేహమంత కుళ్ళి కృషించి పోయిన
**కోరస్ :** బ్రతికినా ప్రభుకొరకే చావైతే మరీ లాభము

4. శత్రువులే నన్ను తరిమి తరిమి కొట్టినా (2)
గాఢాంధకారములో పడవేసినా
**కోరస్ :** బ్రతికినా ప్రభుకొరకే చావైతే మరీ లాభము

## పాట - 61

పల్లవి : **వస్తున్నాడు యేసు దేవుడోయమ్మ**
**వెడలొస్తున్నాడు యేసు దేవుడోయమ్మో**
**వచ్చి మెచ్చి నిన్ను నన్ను లేపుతాడె**
**నువ్వు చచ్చి బ్రతికె జీవితాన్ని చూపుతాడె**

1. ఆకాశ వీధిలోన వస్తున్నాడె
నిన్ను ప్రకాశముగ ఇలలో లేపుతాడె
మేఘాలమీద నిన్ను ఉంచుతాడె
భోగభాగ్యాల లోకాన నిన్ను దించుతాడె (3)

2. పెండ్లి కుమారుడిలా వస్తున్నాడె
పెండ్లి వస్త్రంబులిచ్చి నిన్ను మెచ్చుతాడె
లోక కల్యాణ విందులో నిను ముంచుతాడే
భజ భజంత్రీలు మోగుతాయే (3)

3. పరలోక రాజ్యమంత చూపుతాడే
నీకు నరలోక బాధలన్నీ తెంచుతాడే
పరమందు పరమభాగ్యం పొందుతావే
దినదిన పరమందు దివిలో నిన్ను నింపుతాడే (3)

4. రక్షించబడని వారికి సీటు లేదు
నీకు దాక్షిణ్యమూర్తి ఇలలో కానరాడు
నిన్ను శిక్షించి నరకానికి పంపుతాడే
లేవో లేవో లేవమ్మా మేలు కోవమ్మా (5)

5. నిదురపోయే అమ్మలార మేలుకోండి
ముద ముదమున మీరు యేసుసామిని నమ్మరండి
భువిలో యేసుని పాదాలెల్ల కొలవండి
గాన సుదలో సామిని లోకమంత చాటండి

## పాట - 62

పల్లవి : **నాకొరకు ఉన్నారు నన్ను ప్రేమించేవారు**
**అడవులలో అల్లాడగా కరుణతో నను వెదకెను (ఆయనే యేసు) (8)**
**(ఆయనే యేసు ఆయనే)**

1. అడవిలోని గొర్రెవలె మతి తప్పి తిరిగితిని
కాపరియై వెదకవచ్చి తనవడి చేర్చుకొనెనే (ఆయనే యేసు) (8)

2. నన్నెరిగి నను పిలువ నారాజని ఎరిగితిని
పరమున నను చేర్చున్ పరిశుద్ధునిగా మార్చున్ (ఆయన యేసు) (8)

3. మీకొరకు ఉన్నారు మిము ప్రేమించేవారు
అడవులలో అల్లాడగా కరుణతో మిము వెదకెను (ఆయనే యేసు) (8)

## పాట - 63

పల్లవి : **అప్పగింపబడిన రాత్రి చెప్పెయేసు శిష్యులతో**
**చెప్పరాని దుఃఖముతో తప్పదు నాకీ మరణమనెను (2)** ॥అప్ప॥

1. రొట్టెవిరిచి ప్రార్థించి నిట్టూర్పు విడిచె ఇది నా దేహం (2)
పట్టుదలతో నేవచ్చువరకు ఇట్టులనే భుజింపుడనెను (2) ॥అప్ప॥

2. ద్రాక్షరస పాత్రను చాచి వీక్షించుడిదియె నా రక్తం
రక్షణార్థం దీని త్రాగి మోక్షరాజ్యం చేరుడనెను (2) ॥అప్ప॥

## పాట - 64

**కానుక చేతుము మా జీవితము - అనవరతము నీ కర్పణగా ॥కానుక॥**

1. నదులు, గిరులు పాడియు పంటలు - మైదానములు నీ దానములే
వందనములివే గైకొనుదేవా ॥కానుక॥

2. రక్షణపాత్ర దివికే తరలగ - భిక్షనొసగితివి మా భాగ్యముగ
ప్రతిగా నీకిల ఏమి చెల్లింతుము ॥కానుక॥

3. పూర్ణ సమర్పణ సజీవయాగమై - అర్పణ జేతుము నిర్మల ప్రభువా
తనువే నీకిది అంకితమౌగ ॥కానుక॥

4. నీ మందిరమున కొల్లగనిదులన్ - సమకూర్చెదము మా సంపదతో
అమరుడనీవే ప్రేమైకదాత ॥కానుక॥

## 342 పాట - 65

1. నాకై చీల్చబడ్డయో – నా యనంత నగమా
నిన్ను డాగి యందున – చెన్ను మీర బారెడు
రక్త జలధార లా – సక్తి గ్రోలగా నిమ్ము

2. నేను నాదు శక్తిచే – నిన్ను గొల్వజాలను
కాల మెల్ల నేడ్చినన్ – వేల క్రతుల్ చేసినన్
నేను చేయు పాపము – నేనె బాపజాలను

3. వట్టిచేయు చాచుచున్ – ముట్టి సిల్వ జేరెదన్
దిక్కు లేని పాపిని – ప్రక్క జేర్చి ప్రోవుము
నా కళంక మెల్లను – యేసునాథ, పాపుము.

4. ఈ ధరిత్రియందున – నేఱు దాటునప్పుడు
నాదరించి నీ కడన్ – నాకై చీల్చబడ్డయో
నా యనంత శైలమా – నన్ను జేరదీయుమా.

## పాట - 66

**పల్లవి : పాపిగానే జీవింతువా – పాపమునందే మరణింతువా**
**ప్రియుడా... పాపిగానే జీవింతువా...**

1. లోకమునీది కాదని తెలుసు – తెలిసిన నీవు తెలియకుందువా
నీదు గమ్యమము ఏదో తెలుసా – తెలియకపోయినచో
నీకు నరకము తప్పదుగా ప్రియుడా... ॥పాపి॥

2. విన్న బోధ ఇది నాకు కాదని నిర్లక్ష్యముగా వెడలెదవా
నీవు మారుమనసు పొందవా –
రేపుయనెడి రోజుయందున మరణము సంధించగా
మోక్ష భాగ్యము ఇక లేదుగా ప్రియుడా... ॥పాపి॥



ss designers 924 724 3656 ss designers

## పాట - 67

**పల్లవి :** **ప్రియయేసు మనకొరకు ప్రేమతో పొందిన శ్రమలు**
**కాంచగ కల్వరి దృశ్యం కారెను కళ్ళల్లో రుధిరం (2)**

1. కల్వరి కొండపైన - దొంగల మధ్యలో (2)
స్రవించే పరిశుద్ధ రక్తము - ద్రవించేను నా హృదయం (2) ॥ప్రియ॥

2. పాపినైన నా కొరకు - ప్రేమించి ప్రాణమిచ్చెను (2)
సిల్వలో వ్రేలాడేను - నీకై ప్రాణము నిచ్చెను (2) ॥ప్రియ॥

## పాట - 68

**పల్లవి :** **ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల**
**మోయు చున్నది లోక పాపముల నెల్ల**
**యేసుని రక్తమే జయం జయం**
**అపవాది క్రియలకు లయం లయం** ॥ఇదిగో॥

1. నీకొరకే నాకొరకే దైవపుత్రుడు మానవుడాయెను
పాపములెల్ల పరిహరింపను -
పరిశుద్ధుడు బలిపశువాయెను ॥ఇదిగో॥

2. పూర్వకాలపు బలిఅర్పణ -
ఇది గొఱ్ఱెపిల్లకు సాదృశ్యం
నిత్యబలిగా తన ఏక సుతుని
ప్రియతండ్రి యేసుని అర్పించెను ॥ఇదిగో॥